తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య
మాస పత్రిక


# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక


సెప్టెంబర్-2021
వెల: రూ.20




మనిషికి ఆకలి లేకపోతే... కార్టూన్లు



ఫాదర్ ఆఫ్ ఇండియన్ కామిక్ బుక్స్- బుజ్జాయి




చవకబారు వస్తువులు విలువైనవి
కావు...
విలువైన వస్తువులు చవకగా
ఉండవు!!

Jaquar

మనిషికి ఆకలి లేకపోతే...

కార్టూన్ల పోటీలో పాల్గొన్న కార్టూనిస్టులకు అభినందనలు...

బహుమతి పొందిన కార్టూనిస్టులకు శుభాకాంక్షలు!

**Sambamurty Enterprises**

12-10-04, Convent Street, Vijayawada-520 001.

fone: 0866-2563824, 9676444548

స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

# హాస్యానందం

సంపూర్ణహాస్య మాస పత్రిక

**Well Wishers:**
Dr.K.V.Ramanachary, (I.A.S.Retd)
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana

**Publisher& Editor-**
**Ramu.P**

Full Pillar :Bnim
Cartoon Feature Editor:Bachi

సెప్టెంబర్-2021
19వ సంవత్సరం ✦ 207 వ సంచిక

ముఖచిత్రం: నవ్వుల నాయకుడు వినాయకుడు
చిత్రకారులు: హరగోపాల్

D.T.P: P. Ramalakshmi, 9440304993
Digital Media Director: Surya



సంవత్సర చందా-రూ.300/-(పోస్టల్ చార్జీలతో)
2 సంవత్సరాల చందా-రూ.500/-(పోస్టల్ చార్జీలతో)
జీవిత చందా- రూ.5000/-లు



Editorial Office:
HASYANANDAM
# 8-215/4, Near Ramalayam,
Po:YERRABALEM-522 503
Mangalagiri Mandal, Guntur dist.
Ph : 9849630637



**Hyderabad & Secunderabad Distributors:**
M.Panduranga, **Risingsun News Agency**
Abids, Hyderabad. Cell. 9666680857.



**గమనిక:**
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.



## హాయ్...హాస్యానందంగా...

**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు వినాయక చవితి శుభాకాంక్షలు.**

ప్రస్తుతం మనందరి జీవితాల్లో భాగమైపోయిందీ- 'సెల్‌ఫోన్'! చదువుకోవాలన్నా, ఆడుకోవాలన్నా, దారి చూపాలన్నా, చెల్లింపులు చేయాలన్నా, సినిమాలు చూడాలన్నా... ఇలా ఎన్నో అవసరాలకు మూలమైపోయిన ఈ 'అస్త్రాన్ని' మనం నిజంగా సద్వినియోగం చేస్తున్నామా?

కాదనే చెప్పాలి. ఇందులో ముఖ్యంగా ఇప్పుడు అందరూ వాడే ఒక ప్రక్రియ 'వాట్సాప్'! స్నేహాల్ని, బంధుత్వాల్ని పెంచడానికి దోహదపడే దీన్ని మనం దుర్వినియోగం చేస్తున్నామనేది వాస్తవం. అవసరమయిందేమిటీ... అనవసరమయిందేమిటీ... అనే ఇంగిత జ్ఞానం వాడకుండా మనకు నచ్చిందల్లా అందరికీ పంపేయడం...మనకు మాత్రమే సంబంధించిన ఫొటోలు షేర్ చేయడం వలన కచ్చితంగా ఎదుటివాళ్ళను ఇబ్బంది పెట్టడమే! ఎందుకంటే మన అనుభూతి ఎదుటివాళ్ళు ఎందుకు ఆస్వాదిస్తారు? దీని వలన బంధాలు బలపడటం మాటుంచి, మన పేరు 'చూసి' భయపడే సందర్భం తయారవుతుంది. అన్నీ అందరికీ షేర్ చేయాల్సిన అవసరం లేదు. ముఖ్యమయినవి, అవసరమయినవి మాత్రమే వాట్సాప్‌లో పంపండి.
ఏది పడితే అది పంపి చులకన కాకుండా...
మన సమయం, ఎదుటివాళ్ళ సమయం
కాపాడదాం! ఒక్కసారి ఆలోచించండి!
అందరూ ఆనందంగా...
ఆరోగ్యంగా ఉండాలని
కోరుకుంటూ...

Ramu.P



# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...

## కథలు...






| | | |
|---|---|---|
| మొదలిది! | రాము.పి | -10 |
| భీమావతి పాకం | కోటమర్తి రాధా హిమబిందు | -22 |
| పరమానందం పదవీ విరమణ | పి.వి.రామశర్మ | -32 |
| ఆకలి రుచి | గంగాధర్ వడ్లమన్నాటి | -44 |
| పార్టీ చేసుకుందాం రండి! | పేట యుగంధర్ | -48 |


## శీర్షికలు


| | | |
|---|---|---|
| 'పన్'చదార చిలుకలు | శంకరనారాయణ | -11 |
| ఫన్‌పంచ్ | గుండు సుదర్శన్ | -21 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -36 |
| మాటల్లేవ్... | | -34 |


## సీరియల్స్






| | | |
|---|---|---|
| లక్కీఫెలో | జి.రవికిరణ్ | -12 |
| విచిత్ర విందు | పుట్టగుంట సురేష్ కుమార్ | -28 |
| ఇందు చందు-నవ్వులవిందు | కండ్లకుంట శరత్‌చంద్ర | -40 |


ఈ నెల ప్రత్యేకం

ఫాదర్ ఆఫ్ ఇండియన్ కామిక్ బుక్స్-బుజ్జాయి 16

### కార్టూన్ శీర్షికలు


| | | |
|---|---|---|
| హే భగవాన్! | -భగవాన్ | -15 |
| స్పోర్టివ్ | -బాచి | -24 |
| నవ్వే మందు | -ప్రసిద్ధ | -30 |
| ఏడువారాల నవ్వులు | -అరుణ్ | -34 |
| బాసిజం | -హరగోపాల్ | -42 |
| సోగ్గాడే...చిన్ని... | -జాకీర్ | -43 |


**కథలకు బొమ్మలు:** మురళీనాథ్, కృష్ణ, వెంకట్, సంగ్రామ్

## ఈ సంచికలో కార్టూనిస్ట్‌లు

- అత్తలూరి
- శర్మ
- ప్రభాకర్
- నాగ్రాజ్
- రంగాచారి
- కళాధర్
- రావెళ్ళ
- దొరశ్రీ
- డేవిడ్
- ఆదినారాయణరావు
- శ్రీకర్
- శ్రీధర్
- ఎన్.ఎస్.ఆర్
- శ్రీ
- శేషగిరి
- బీవీఎస్
- చక్రవర్తి
- జెన్నా
- వందన శ్రీనివాస్
- పుష్ప
- పులిపాక
- రఘు
- వర్మ
- క్రిష్
- పెండేల
- ప్రేమ్
- ఎమ్.రాము
- డి.శంకర్
- తోపల్లి ఆనంద్
- కాజప్రసాద్
- వి.బాలకృష్ణ
- రామారావ్
- పద్మ
- శేఖర్
- కన్నాజీరావు
- వాడ్రేవు
- శరత్‌బాబు
- రవిశర్మ
- శివప్రసాద్
- జైదాస్
- మోహన్‌కుమార్
- నాగిశెట్టి, ధీరజ
- వర్చస్వీ
- ఎమ్.రాము
- ఎమ్.ఎ.రవూఫ్
- రామ్‌ప్రసాద్
- శంబంగి


హాస్యానందం SELFIE STORIES YouTube Channel


కార్టూనిస్ట్ మిత్రులకి
హాస్యానందం YouTube లో
మీ స్వపరిచయ వీడియోలకు
ఆహ్వానం

హాస్యానందం మన కార్టూనిస్టుల్ని ఉన్నత శిఖరాలపై చూపాలన్న ఆకాంక్షతో ఎప్పటికప్పుడూ కొత్త కొత్త వేదికల్ని ఏర్పాటు చేస్తోంది. ఇప్పుడు యూట్యూబ్‌లో మన కార్టూనిస్టుల స్వగతాలు ప్రపంచ ప్రజలకు చెప్పాలనేదే ఈ కొత్త ప్రయోగం! ఏం చేయాలి?ఎలా చేయాలి?...

వివరాల కోసం
www.hasyanandam.com
లాగిన్ అవండి!

విఘ్నాలే తొలగాలని...
విజయాలే కలగాలని...
నవ్వుల నాయకుని మ్రోల...
విన్నవించుకుందాం....
హాస్యానందంగా ఉందాం!!!






ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ నాగ్రాజ్ గారు,
తమ తండ్రిగారు
**శ్రీవాసం గంగాధర్ గారి** స్మారకార్థం
ఈ కార్టూన్ పోటీ నిర్వహిస్తున్నారు.
ఇది పోటీగా కాక సోదర కార్టూనిస్టులను
ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో
తాను గెలుచుకున్న 2021 తలిశెట్టి రామారావు అవార్డు
నగదు బహుమతిని పదిమందితో పంచుకోవడానికి
ఈ ప్రయత్నం!

**10 బహుమతులు ఒకొక్కటి**
**రూ.1000/-లు చొప్పున**

కార్టూన్లు చేరవలసిన ఆఖరి తేదీ: సెప్టెంబర్, 10, 2021
ఈ మెయిల్‌కి కార్టూన్లు పంపవలెను-hasyanandampoteelu@gmail.com




కార్టూన్‌ని ప్రాణంగా ప్రేమించిన **శ్రీమతి వాగ్దేవి జ్ఞాపకార్థం**
కార్టూన్ కళని ఆరాధిస్తున్న కార్టూనిస్ట్‌లకు **వాగ్దేవి పురస్కారం!**
ప్రతినెలా ఒక కార్టూనిస్ట్‌కి
**1000 రూపాయలు& ప్రశంసాపత్రం**
**శ్రీ వాగ్దేవి విశ్వేశ్వరరావు గారు** అందజేస్తున్నారు.



ఈ నెల పురస్కార గ్రహీత - టి.భాస్కర్

## రీసౌండ్

✦ **జీడిగుంట నరసింహ మూర్తి, బెంగళూరు**

ఎటువంటి హంగూ, ఆర్భాటం లేకుండా సామాన్య గీతలతో మన సారా నవ్వుకోగలిగే కార్టూన్లు గీయ గలిగిన అతి తక్కువమంది కార్టూని స్టులలో మహోన్నత స్థాయికి ఎదిగిన రచయిత, సినీ దర్శకుడు, కార్టూనిస్ట్ అయిన శ్రీగాంధీగారి ప్రత్యేక సంచి కగా ఆగస్ట్ హాస్యానందం విడుదల వడం ఇతర కార్టూనిస్టులకు చాలా స్ఫూర్తిదాయకంగా వుంటుందనడం లో సందేహం లేదు. ఎంతోమంది హాస్య చిత్రకారుల సమగ్ర చరిత్ర లను ప్రత్యేక సంచికలుగా తీసుకు రావడం అనేది హాస్యానందం పత్రిక చేస్తోన్న గొప్ప ప్రయోగం. మొక్కవోని దృఢ సంకల్పంతో మంచి సేకరణా సామర్థ్యంతో ప్రత్యేక శ్రద్ధ తీసు కుంటూ హాస్యానికి పెద్ద పీట వేస్తూ ఎంతోమంది కార్టూనిస్టుల కుంచె లకు వూపిరి పోసి హాస్య ప్రపంచాన్ని అజరామరంగా నిల్చిపోయేలా ముందుకు తీసుకు వెళ్తున్న హాస్యానందం మాస పత్రిక సంపాదకులు ఎంతో శ్లాఘనీయులు. అభినందనీయులు



✦ **టి.మనస్విని, బెంగళూరు**

ఆగష్టు హాస్యానందం గాంధీగారి ప్రత్యేక సంచికగా వెలువడి మమ్మల్ని ఎంతగానో అలరించింది. గాంధీగారి కార్టూన్లు, కథలు నవ్వించడంలో పోటీ పడ్డాయి. ఎంతో సెన్సాఫ్ హ్యూమర్ ఉంటే గానీ ఇలా హాస్యం పండించలేరు. తెలుగు కార్టూనిస్టుల దినోత్సవ సభ వివరాలు, బహుమతులు పొందిన కార్టూనిస్టుల చిత్రాలు చూసి చాలా సంతోషమనిపించింది. ఎందుకంటే ఇంతమంది కార్టూనిస్టులు ఒక సభలో బహుమతులు అందుకోవటం అరుదుకదా!

✦ **ఆర్.విజయ కుమార్, హైదరాబాద్**

హాస్యానందం గాంధీగారి ప్రత్యేక సంచిక చాలా బాగుంది. రచయితగా, కార్టూనిస్టుగా, సినీ దర్శకునిగా అయన బహుముఖ ప్రజ్ఞ మాకు పరిచయం చేసిందీ సంచిక. అయితే నాదో చిన్న మనవి ఇలా ప్రత్యేక సంచికలు ప్రచురిస్తున్నప్పుడు వారి చిరునామా, ఫోన్ నెంబర్లు ప్రచురిస్తే మేమూ అభినందించడానికి అవకాశముంటుంది.

✦ **వై.గోపాలకృష్ణ, తిరుపతి**

గాంధీగారి ప్రత్యేక సంచిక దట్టించిన నవ్వుల ప్యాక్‌తో వెలువడింది. ఆయన కథలు, కార్టూన్లు నవ్వించడంలో వందశాతం సఫలీకృత మయ్యిందనే చెప్పాలి. అయితే కథల్లో నవ్వించడంతో పాటు కొస మెరుపుగా ఒక సందేశం ఇవ్వడం బాగుంది. ఇంత మంచి పత్రిక అందించిన హాస్యానందానికి అభినందనలు.




**జి.**వి.ఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షులు **శ్రీ గుదిబండ వెంకటరెడ్డి,** ప్రముఖ కార్టూనిస్ట్ **శ్రీ జి.ఎస్.ఆర్** గార్లు **కళామానస పురస్కారం** అందుకున్నారు.





75వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మానస ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయ గాన సభ సంయుక్త ఆధ్వర్యవంలో ది. 16.08.2021 న ఈ సభని హైదరాబాద్ శ్రీ త్యాగరాయ గాన సభలో నిర్వహించారు. వీరిరువురికీ హాస్యానందం అభినందనలు.

## చిన్నారి చిత్రకారులకు ప్రోత్సాహకాలు


Global Radio
Mana Voice


**మన వాయిస్- ఫేస్‌బుక్ గ్రూప్...** ప్రతిభ ఉండి నలుగురికి చాటాలనే ఉత్సాహం ఉన్న వారికి ఈ గ్రూప్ ఎంతో చేయూతని స్తుంది. అన్ని వయసువారు, అన్ని కళారంగాల్లో నున్నవారు ఇందులో తమ మనోభావాలను పంచుకోవడమే కాకుండా తమ ప్రతిభని కూడా చాటుకుంటున్నారు. ఈ క్రమంలో చిన్నారులకు చిత్రలేఖనంలో మెలకు వలను నేర్పించి, వారి ఆలోచనలను రూపమిస్తూ ఒక కార్యక్రమం ఇటీవల నిర్వహించారు. ఇందులో బహుమతులు గెల్చుకున్న చిన్నారు లకు అభినందనలు.









ఈ పేజీ మీ కోసమే కావచ్చు!
మీ వ్యక్తిగత
(పుట్టిన్రోజు, వివాహ శుభాకాంక్షలు),
వాణిజ్య ప్రకటనలు హాస్యానందంలో
ప్రకటించుకోండి!
హాయిగా నవ్వుకుంటూ...
ఆనందంగా ఉన్నప్పుడే నవ్వుల మధ్య
మీ ప్రకటన్ని పాఠకులు
ఆహ్లాదంగా ఆస్వాదిస్తారు.
వివరాలకై **9849630637** కి
ఒక్క ఫోన్ చేయండి!



ఇంటిల్లిపాదిని నవ్విస్తున్న
ఏకైక తెలుగు హాస్యమాస పత్రిక
హాస్యానందం



# 'పన్'చదార చిలుకలు

'హాస్యబ్రహ్మ' డా॥ శంకరనారాయణ



కార్డియాలజిస్ట్
గుండెలు కోసిన బంటు



దేవుడి సేవ 'గాడ్' చాకిరీ!




సారీ చెబితే ఒప్పుకోనివాడు సారు!



శ్రీ మీదికే మతి పోతే...
శ్రీమతి!



దిగంబరుడి అడ్రస్ అందరికీ తెలుసు...
'డ్రస్' లేకపోవడమే!



తాగి బండి నడిపి ప్రమాదాలు
చేసేవాళ్ళు రవాణాసురులు



టీఘోరంగా ఉంటే...
'క్రూయల్‌టీ'



'బాల్' భారతమంటే పిల్లలకు ఇష్టం



నీరుగార్చడమేనా...వాటర్‌వర్క్స్ పని!




బాలుడి గతి తేల్చేదే తరగతి!



ఇరుగు పొరుగు 'పురుగు' అయితే కష్టం!



సగం తిండి తినేవాడూ 'అర'విందు దే!



చెడ్డ కోరికలు
'విష్' పదార్థాలు!

*Cartoons: Ramseshu*



# జి.వి.ఆర్. ఆరాధన డా॥ అక్కినేని పురస్కారాల ప్రదానోత్సవం

సెప్టెంబర్,27,2021-సోమవారం సాయంకాలం, శ్రీ త్యాగరాయగాన సభ, హైదరాబాద్‌లో

**జి.వి.ఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ నిర్వహించే**

**డా॥ అక్కినేని నాగేశ్వరరావుగారి 98వ జయంతి వేడుకలు సందర్భంగా**

**జి.వి.ఆర్. ఆరాధన డా॥ అక్కినేని పురస్కారాల ప్రదానోత్సవం జరుగుతుంది.**

## పురస్కార స్వీకర్తలు



**శ్రీమతి బి. నిర్మలా ప్రభాకర్**
నృత్యం
హైదరాబాద్



**శ్రీ బొప్పన నరసింహారావు**
నాటకాల ప్రదర్శన నిర్వహణ
హైదరాబాద్



**శ్రీ పి.రాము**
పత్రికారంగం
మంగళగిరి



**శ్రీ పి.విజయకుమార్**
ఫొటోగ్రఫీ
నెల్లూరు



**శ్రీమతి కత్తుల లక్ష్మీరవీందర్**
వర్ధన్ అనాధ బాలికల
ఆశ్రమ నిర్వహణ
జనగాం



## డా॥కె.వి.రమణ, ఐ.ఎ.ఎస్(రి)ఆశీస్సులతో గుడిబండి వెంకట రెడ్డి, హాస్యానందం సౌజన్యంతో నిర్వహిస్తున్న కార్టూన్ పోటీలు

శ్రీ గుడిబండి వెంకట రెడ్డి గారు కార్టూనిస్టులను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. కార్టూనిస్టు మిత్రులు అందరూ పాల్గొవాలని మా మనవి

| | |
|---|---|
| **మొదటి బహుమతి** | -రూ.3000/-లు + మెమొంటో + సర్టిఫికెట్ |
| **రెండవ బహుమతి** | -రూ.2000/-లు + మెమొంటో + సర్టిఫికెట్ |
| **5 ప్రత్యేక బహుమతులు** | -రూ.1000/-లు ఒక్కొక్కరికి + మెమొంటో+ సర్టిఫికెట్ |

అంశం ఏదయినా అవచ్చు.

బహుమతుల ప్రదానోత్సవ సభ జనవరి 2022 లో హైదరాబాదులో జరుగుతుంది.

కార్టూన్లు చేరవలసిన ఆఖరి తేదీ: నవంబర్, 15, 2021

ఈ మెయిల్‌కి కార్టూన్లు పంపవలెను-**hasyanandampoteelu@gmail.com**

వివరాలకు : **9849630637, 9849882783**



# మొదలిది!

రాము.పి

**బ్రహ్మానందం పరుగెడుతున్నాడు...**

**ఆయాసాన్ని లెక్క చేయకుండా పరుగెడుతూనే ఉన్నాడు...**

**కారిపోతున్న చెమటని తుడుచుకోకుండా శరీరమంతా తడిపేసుకుంటూ పరుగెడు తున్నాడు... తున్నాడు...తున్నాడు!**

ఉదయం ఐదుగంటలకి మొదలెట్టిన పరుగు ఎనిమిది గంటలయినా ఆపటం లేదు.

ఒక్క మాటలో చెప్పాలంటే 'పిచ్చెక్కి'నట్లు పరుగెడుతున్నాడు.

ఈ పిచ్చి పరుగుకి కారణం మీరు ఏవేవి ఊహించుకున్నా... అవన్నీ తప్పులే!

కాబట్టి మీరేవేవో ఊహించుకోకుండా ఈ బ్రహ్మానందం కథని ఊహూ...వ్యధని పూర్తిగా చదివేసి వామ్మో అంటారో, అయ్యో అంటారో మీరే తేల్చుకోండి! ఇక కథని ఫ్లాష్‌బ్యాక్‌తో మొదలెడదామా!

✦ ✦ ✦

ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని అతని తల్లిదండ్రులు బ్రహ్మానందానికి ఆ పేరు పెట్టారో... నలుగుర్ని ఆనందంగా ఉంచాలని ఆ పేరు పెట్టారో తెలుసు కుందామంటే వాళ్ళు మనలోకం మీద విరక్తి పుట్టి మరో లోకానికి పదేళ్ళక్రితమే షిఫ్ట్ అయిపోయారు.

ప్రస్తుతం మనవాడు అదేనండీ మన బ్రహ్మానందం తను ఆనందంగా ఉండకా... నలుగుర్ని ఆనందంగా ఉంచకా... సాఫ్ట్‌వేర్ కంపెనీలో మెయిన్ 'కీ' రోల్ పోషిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.


అయితే ఆనందం ఎందుకు లేదంటారా?

ఇంతకు ముందు అయితే ఆఫీస్‌లో పది నుండి ఏడు వరకు... మహా అయితే ఎనిమిది వరకు ఉండి ఇంటికొచ్చేసి... కుటుంబంతో కాస్తో కూస్తో ఆనందంగా గడిపేవాడు... బోరు కొడితే హాస్యానందంతో ఆనందాన్ని వెతుక్కొని ఆనందించేవాడు.

ఈ కరోనా పుణ్యమా అని సంపాదనకి ఏ ఢోకా లేదు గానీ...పనే... ఇరవై నలుగ్గంటలూ పనైపోయింది. అదీ ఇంట్లో... అదేనండీ...వర్క్ ఫ్రం హోమ్!

కొంత బాధ్యత... మరికొంత భయం... వెరసి లాప్‌టాప్ నుండి తప్పుకుని కూర్చొనే వీలు లేకుండా పోయింది.

పనిలో మునిగి తేలుతుంటే భార్య ఇచ్చే కాఫీయో... టీయో తాగుతూ... పొట్ట పెంచు కుని... 'షుగర్' అనే కొత్త తోడుని కొని తెచ్చు కున్నాడు...



ఇదిగో మీరప్పుడే ఒక నిర్ణయానికి వచ్చే యొద్దు.... షుగర్ వచ్చింది కదా! పరుగెడు తున్నాడని! మీ ఆలోచన తప్పు!

✤ ✤ ✤

మూడు నెలలైంది... లాక్‌డౌన్ వలన బయటకు వెళ్ళకా...కంప్యూటర్ (లాప్‌టాప్) ముందు నుంచి కదలకా... తిండితిప్పలు లేక... తాగిందే తాగి... చిరుతిళ్ళు తింటూ కాలం వెళ్లబుచ్చుతున్న బ్రహ్మానందానికి కొత్త సమస్య తలెత్తింది... ముందుగా ఆ సమస్యని గుర్తించింది బ్రహ్మానందం సహధర్మచారిణి.

ఏం చేయాలి?!...

ఇంతకు ముందులా ఉండాలంటే చేయాల్సింది ఏమిటి?...

ఈ సమస్యకి పరిష్కారం ఏమిటి?...

గుగూల్ సెర్చ్‌లో సెర్చీ... సెర్చీ... అలసిపోయారు బ్రహ్మానందం దంపతులు.

ఇద్దరి మదిలో ఒకటే ప్రశ్న!

ఏం చేయాలి?...


ఈ సమస్యని ఎలా అధిగమించాలి?

✦ ✦ ✦

ప్రకృతి మనకి కొన్ని నియమాలు విధించింది... తెల్లవారు ఝామునే లేవాలి... చిన్న చిన్న వ్యయామాలు చేయాలి... ఉదయమే అల్పాహారం తీసుకోవాలి... మధ్యాహ్నం సమయానికి భోజనం చేయాలి... ఇలా...!

అయితే ఈ నియమాలని అతిక్రమించే

**మనిషికి ఆకలి లేకపోతే... | మొదటి బహుమతి పొందిన కార్టూన్**




వారికి ప్రకృతి విధించే శిక్షలో భాగంగా 'ఈ' సమస్యని అనుభవిస్తున్నాడు మన బ్రహ్మానందం!

'ఈ' సమస్య పరిష్కారానికై బ్రహ్మానందం చేయని పనులు లేవు! పాటించని పద్ధతులు లేవు... కన్సల్ట్ చేయని డాక్టరూ లేడు!

అయినా.....

✦ ✦ ✦

ప్రస్తుతం...ఇదిగో పరుగుల అలసటతో ఇంటికి చేరాడు బ్రహ్మానందం!

"ఏమండీ... ఏమైనా తేడా ఉందా?"

"అలసట తప్ప... ఇంకేం తేడా లేదు!"

"మరెలా?" బాధతో... కాస్త అసహనంగా అడిగింది మిసెస్ బ్రహ్మానందం.

మౌనమే సమాధానమయింది బ్రహ్మానందానికి.

నడుస్తున్నంత కాలం బాగానే ఉంటుంది... ఇదిగో ఒక సమస్య వస్తే చుట్టూ సమస్యలు చుట్టుముట్టాయి అన్న ఆలోచనలు పెద్ద సమస్య అయి కూర్చుంటుంది.

ఇంతకీ వీడి సమస్య ఏమిట్రాబాబూ... అన్న ఆలోచనలు మీకిప్పుడు సమస్య అయి కూర్చోలేదుకదా?

ఏమీ లేదండీ ఊరికే తిని కూర్చుంటే... (కూర్చొని చేసే పని) వచ్చే పెద్ద సమస్య– ఆకలి లేకపోవటం!


బ్రహ్మానందం కంప్యూటర్ ముందు కూర్చుని పని ధ్యాసలో పడి 'పొట్ట'ని చేసిన నిర్లక్ష్యం వలన పొట్ట 'ఆకలి' అనే సంకేతం ఇవ్వటం మరిచిపోయింది. దాని పర్యావసానమే ఆకలి కోసం బ్రహ్మానందం పడే పాట్లు!


పనిలో పడి మనం చేసే... చిన్న చిన్న నిర్లక్ష్యాలకి మూల్యం ఇలా బ్రహ్మానందంలా చెల్లిస్తూనే ఉండాలి!

అయితే మనిషికి ఆకలి కలగకపోవడానికి ఇది ఒక కారణమైతే...

అసలు మనిషికి ఆకలి లేకపోతే.... ఈ సంచిక నిండా అవే కార్టూన్లు చూసి, చదివి... ఆనందించండి... ఆలోచించండి!

**మనిషికి ఆకలి లేకపోతే... | రెండవ బహుమతి పొందిన కార్టూన్**






**ఏ మాత్రం లేటు చేయకుండా పక్కవాడు మీదకొస్తుండగానే మొహం మీదే కొట్టింది. ఇక అంతే పరుగు అందుకుంది. కనిపిస్తున్న ఇళ్ళ వైపు పరుగులు పెట్టింది. చిన్న చిన్న మురికికాలవలు, రాళ్ళు, మొక్కలు వస్తున్నాయి. ఏవీ పట్టించుకోలేదు. వెనక్కి తిరిగి కనపడ్డ ఇంట్లోకి వెళ్లిపోయింది.**

**వెనకే పరుగెత్తుకుంటూ వచ్చారు ముగ్గురూ. కాని ఎటు వెళ్లిందో అర్థం కాలేదు. సైగలు చేసుకుని మూడువైపులా కదిలారు.**

స్వాతి వెళ్లిన ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు చదువుకుంటున్నారు. పెద్దమ్మాయి చూసింది స్వాతిని.

చిన్నపిల్లలిద్దరూ భయంగా చూస్తున్నారు.

స్వాతి "ప్లీజ్! సేవ్ మి. బచావో ముఝే." అంది.

ఇంతలో ఎవరో తలుపు కొట్టారు.

"కౌన్ హై?" అంటూ పెద్దావిడ వంటగది లోంచి బయటకు వచ్చి స్వాతిని చూసి షాక్ అయింది. పెద్దమ్మాయి వాళ్ళమ్మకు సైగ చేసి సైలెంట్‌గా ఉండమంది... వెళ్లి తలుపు తీయమంది.

పెద్దావిడ వెళ్ళి తలుపు తీసింది.

ఎదురుగా బలంగా ఉన్న వ్యక్తి. "ఇధర్ కోయీ లడకీ ఆయీ క్యా?" అడిగాడు.

"నహీ...హమ్‌తో దేఖా నహీ!" అంది.

కాని ఆమె మొహం చూసాక వాడికి డౌటొచ్చింది. లోపలికి రాబోయాడు.

"యే క్యా బత్తమీసీ హై....ఘర్ మే మర్ద్ నహీ. ఐసే కైసే ఆతే హై అందర్!?" అంటూ అడ్డుకోబోయింది. వాడు తోసేసి లోపలికి వచ్చేసాడు. చిన్న పిల్లలిద్దరూ ఏడుపు లంకించుకున్నారు... వాడు వెతికాడు... కాని ఎవరూ కనపడలేదు.

అప్పటికే ఆ ఇంటి అమ్మాయి స్వాతిని ఆ రోడ్డు దాటించేసింది. చిన్న చిన్న గల్లీల్లోంచి ఇద్దరూ పరుగులు పెట్టారు.

కాసేపటికి దూరంగా మెయిన్ రోడ్ కనపడింది.

"ఓకే... థాంక్యూ! షుక్రియా!!" అంది స్వాతి.

ఆ అమ్మాయి నవ్వి వెళ్లన్నట్లు కళ్లతోనే చెప్పింది.

వెళ్ళబోయిన స్వాతి మళ్లీ వెనక్కి వచ్చింది.

"ఆప్ కే పాస్ సెల్‌ఫోన్ హై క్యా?..." అడిగింది.

"హై!" అంటూ ఫోన్ ఇచ్చింది.

మహేష్ ఫోన్ నెంబర్ గుర్తు లేదు. రాజేష్ ఫోన్ నెంబర్ లేదు. ఒక్క కిషోర్‌ది తప్ప!

ఎవరిదీ నోటికి గుర్తు లేదు... కిషోర్‌ది స్విచాఫ్ ఉంది. ఎలా....ఆలోచించింది స్వాతి.

"నెట్ బ్యాలెన్స్ హై?" అడిగింది స్వాతి.

ఉందన్నట్లు తలూపింది ఆ అమ్మాయి.

వెంటనే ఫేస్‌బుక్ ఓపెన్ చేసింది. లాగిన్ అయి వెంటనే మహేష్‌కి మెసేజ్ పెట్టింది.

రోడ్ నెంబర్ 12లో ఉన్నాను... కాఫీ డే దగ్గరకు రమ్మని.

వెంటనే మహేష్ రిప్లయ్ ఇచ్చాడు.

"ఆర్ యూ సేఫ్?"

"ఎస్! కమ్ ఫాస్ట్!!" అని మళ్లీ పెట్టింది.

**ఇంతకు ముందు...** మహేష్, కిషోర్ ఇద్దరు స్నేహితులు. ఒకే ఆఫీసు, ఒకే ఇల్లు. కానీ ఇద్దరి మనస్తత్వాలు వేరు వేరు. మహేష్ చాలా స్పీడు. కిషోర్ నెమ్మదస్తుడు, భయస్తుడు కూడా! ఆఫీసులో బాసు పి.ఎ. అంటే ఇష్టం కానీ చెప్ప లేదు. కలల్లో ఆమెతో విహరిస్తుండం, కబుర్లు చెప్పడం లాంటివి చేస్తుంటాడు. మహేష్ అలా కాదు. రోజుకో అమ్మాయితో షికార్లు, కాలక్షేపలు చేస్తుంటాడు. కిషోర్ ఒక కేసులో ఇరుక్కుంటాడు. అతన్ని రక్షించడానికి స్వాతి ప్రయత్నాలు చేస్తుండగా కొందరు స్వాతి వెంటపడతారు... **తర్వాత...**

ఆ అమ్మాయికి థాంక్స్ చెప్పి ఫోన్ ఇచ్చేసింది.

కాఫీ డే దగ్గరికి వెళ్లి వెయిట్ చేసింది.

వళ్ళంతా ఒకటే నొప్పులు! అలవాటు లేని పరుగుతో ఇబ్బంది పడిపోయింది. కాళ్ళకు చెప్పులు లేవు. డ్రెస్‌కింద కాళ్ళ దగ్గర చిరిగిపోయింది. వచ్చేపోయేవాడు వింతగా చూస్తూ వెళుతున్నారు.

కాసేపటికి మహేష్ వచ్చేసాడు.

"థాంక్‌గాడ్! ఎలా బయటపడ్డావు?..." అడిగాడు మహేష్.

"తర్వాత చెబుతాను. నా ఫోన్ వాళ్ళ దగ్గరే ఉండిపోయింది. రాజేష్‌గారికి ఫోన్ చేయాలి ఎలా?" అంది స్వాతి.

"అక్కర్లేదు. వాళ్ళే ఇక్కడికి వస్తున్నారు. నేను ఆల్‌రెడీ ఇన్‌ఫామ్ చేసాను..." అన్నాడు మహేష్.

కాసేపటికే రాజేష్, ప్రసాద్ వెహికల్‌లో వచ్చారు.

"ఆర్ యూ ఓకే?" అడిగాడు రాజేష్.

ఒకే అన్నట్లు తలూపింది స్వాతి. మొత్తం జరిగింది చెప్పింది.

కానిస్టేబుల్స్‌ని వెంటనే ఆ ఏరియాలో వెతకమని పంపించాడు రాజేష్.




"ఓకే. అడ్వకేట్ కాంటాక్ట్ చేసారు. మీరు పేపర్లు ఇచ్చి కిషోర్‌ని తీసుకెళ్ళండి. బట్ కండిషనల్. హైదరాబాద్‌లోనే ఉండాలి. ఎటూ వెళ్లకూడదు. రేపు మళ్ళీ మీరందరూ రావాలి" చెప్పాడు రాజేష్.

✦ ✦ ✦

అందరూ స్టేషన్‌కి వెళ్ళారు.

కిషోర్‌ను నడిపించుకుంటూ తీసుకొచ్చారు కానిస్టేబుళ్ళు. వాళ్ళు కొట్టిన దెబ్బలకు కిషోర్ నడవలేకపోతున్నాడు... మొహం వాచిపోయింది. వళ్లంతా రక్తపు మరకలు.

కిషోర్‌ని అలా చూసిన స్వాతి ఒక్కసారి వెళ్లి కావలించుకుని ఏడ్చేసింది. ఎప్పుడూ ఫ్రెష్‌గా వుండే స్వాతి వళ్ళంతా చెమటతో కనపడడంతో కిషోర్ ఆశ్చర్యపోయాడు.

ఏం జరిగిందన్నట్లు సైగ చేసాడు.

"అది ఇంటికెళ్లాక చెబుతాలే. కాని అరేయ్ నువ్వన్నది కరెక్టేరా! స్వాతి దొరకడం నీ అదృష్టంరా! ఇప్పుడు నువ్వు బయటికి రావడానికి కారణం కూడా స్వాతే. అరె ఒక ఆడపిల్ల ఆలోచించినంత కూల్‌గా బ్రేవ్‌గా మనం ఆలోచించలేకపోయాం. రియల్లీ హ్యాట్సాఫ్ స్వాతీ..." అని మెచ్చుకున్నాడు మహేష్.

"మిస్టర్ ప్రసాద్!" పిలిచాడు రాజేష్.

"ఇంకోసారి గర్ల్‌ఫ్రెండ్స్‌కీ రికమెండ్ చేసింది ఉద్యోగాలు ఇవ్వమాకు... మీ ఆవిడ కాదు నేను తాట తీస్తా!..." అని వార్నింగ్ ఇచ్చాడు. ప్రసాద్ తల దించుకుని ఊపాడు.

అందరూ ఆఫీసుకు వెళ్ళారు.

"ఏమైనా కథ సుఖాంతం అయిందబ్బా!" అన్నాడు ప్రసాద్.

"ఇంకా అవలేదు" అన్నాడు కిషోర్.

"అంటే ఇప్పుడు రష్మి వ్యవహారం మా ఆవిడకు చెబుతావా ఏంటీ?" భయంగా అడిగాడు ప్రసాద్.

నవ్వాడు కిషోర్.

"అది కాదు సార్!... అసలు పోలీసులకు

కావాల్సిన ఫైలేంటో... హైదరాబాద్‌లో టెర్రర్ ప్లాన్ అంటున్నారు.... అదేంటో మనమే తేల్చాలి!" అన్నాడు.

"మనమెలా తేలుస్తాంరా?!" అడిగాడు మహేష్.

"కిషోర్ లాగిన్‌తో వాళ్ళు వ్యవహారం నడిపించారు. వాళ్ళు ఎవరితో మాట్లాడారో ఇంకా వేరే లాగిన్స్ ఏం యూజ్ చేసారో చెక్ చేస్తే ఏమైనా దొరకొచ్చు!" అంది స్వాతి.

"ఒక పని చేద్దాం!... మా ఫ్రెండ్ ఎథికల్ హ్యాకింగ్ ఎక్స్‌పర్ట్ ఉన్నాడు.... వాడిని పిలిపిద్దాం!" అన్నాడు ప్రసాద్.

"అంటే ఈ మాత్రం పని మన పోలీసులు చేసుకోలేరా?" అడిగాడు మహేష్.

"మన డెన్మార్క్ క్లయింట్ పర్మిషన్ ఇస్తే గాని ఆ సర్వర్‌ను వాళ్ళు సెర్చ్ చేయలేరు. జరుగుతున్నదాన్ని ట్రాక్ చేయగలరు. పాతవాటిని రీవోక్ చేయలేరు!" అన్నాడు ప్రసాద్.

"కాని మనకు మాత్రం అవసరం లేదు. పర్మిషన్ లేకుండానే మనం ఎంట్రీ ఇచ్చేస్తాం." అన్నాడు కిషోర్.

"ఎస్!" అన్నాడు ప్రసాద్.


ప్రసాద్ వాళ్ళ ఫ్రెండ్‌కి ఫోన్ చేసాడు.

అతడు ఢిల్లీలో ఉన్నాడు. తెల్లారేసరికల్లా వస్తానని చెప్పాడు.

అందరూ వెళ్ళిపోయారు. స్వాతి కిషోర్‌తో పాటే ఫ్లాట్‌కు వెళ్ళింది.

✦ ✦ ✦

**మనిషికి ఆకలి లేకపోతే... / మూడవ బహుమతి పొందిన కార్టూన్**




"రా మహేష్! అందరం తిందాం." అంది స్వాతి.

"లేదు. నేను మదాలస దగ్గరికి వెళుతున్నా. ఇప్పుడే ఫోన్ చేసింది. మళ్ళీ వెళ్ళకపోతే చెప్పలేం కదా" అని నవ్వాడు మహేష్.

"మీరు తినేయండి" అని వెళ్ళిపోయాడు.

కిషోర్ లేచి కూర్చున్నాడు.

"ఉండు నేనే పెడతా!" అని స్వాతి అన్నం కలిపి కిషోర్‌కి తినిపించింది.

"చూడు! మొన్న నిన్ను ఫ్లాట్‌కి రమ్మంటే రాలేదు!" అన్నాడు కిషోర్.

"ఇప్పుడేమైంది వచ్చా కదా! ఇంకేంటి..." అంది స్వాతి.

"ఎప్పుడు పడితే అప్పుడు సెంచరీలు చేయాలంటే ఎలా? ఇక్కడ బ్యాట్స్‌మెన్‌కి ఫిట్‌నెస్ ఉండొద్దా!" అన్నాడు కిషోర్ నవ్వుతూ.

భుజం మీద ఒక్కటిచ్చింది స్వాతి.

"అబ్బా" అని అరిచాడు.

"అయ్యో!" అంటూ భుజాలు పట్టుకుంది స్వాతి.

"నా దేవత నా దగ్గర వుంటే ఇంకేం నొప్పి" అన్నాడు కిషోర్.

"ఛీ! పో!! అవును గాని మీ అమ్మతో మన సంగతి మాట్లాడావా?" అడిగింది స్వాతి.

"నాదేముంది.. మా అమ్మ ఒక్కతే కదా? మాట్లాడేస్తా!... నీ సంగతేంటి? మీ అమ్మా, నాన్న, అన్నయ్య, వదిన.... పైగా అందరూ గవర్నమెంట్ సర్వెంట్స్. అందరినీ ఒప్పించాలిగా!" అన్నాడు.

"వాళ్ళేం కాదనరు!... నేను చెప్పుకుంటా! నువ్వే మీ అమ్మను ఒప్పించగలవో లేదో చూసుకో..." అంది స్వాతి.

"నేనేం ఒప్పించక్కర్లేదు. నిన్ను ఒక్కసారి పరిచయం చేసి... రెండు గంటలు వదిలేస్తే మా అమ్మే వచ్చి అడుగుతుంది... ఆ పిల్లను చేసుకోరా!" అని అన్నాడు కిషోర్ నవ్వుతూ.

"అంత నమ్మకమా నా మీద?"అందిస్వాతి.


"చచ్చేంత నమ్మకం!" అన్నాడు కిషోర్.

ప్రేమగా కిషోర్ నుదుటి మీద ముద్దు పెట్టింది.

✦ ✦ ✦

ఉదయం స్వాతి లేచేసరికి కిషోర్, మహేష్

**మనిషికి ఆకలి లేకపోతే... / ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్**



రెడీ అయి ఉన్నారు.

"ఏంటీ అప్పుడే రెడీ అయ్యారు. ఎక్కడికి?" అడిగింది స్వాతి.

"ఆ చతుర్వేది....అదే వాడి రూమ్‌కి వెళదామని." అన్నాడు కిషోర్.

"ఏమైనా డీటెయిల్స్, క్లూస్ దొరకొచ్చు కదా?" అన్నాడు.

"అవును. ఇంకా పోలీసులు వెళ్ళలేదా ఆ రూమ్‌కి?" అడిగాడు మహేష్.

"ఈ రోజు వెళతామన్నారు మరి!" అంది స్వాతి.

ముగ్గురూ కలిసి వెళ్లారు.

వీళ్ళు వెళ్ళేసరికే రాజేష్, ఇంకొకతను అక్కడే ఉన్నారు.

"ఏంటీ...ఇలా వచ్చారు?" అడిగాడు రాజేష్ నవ్వుతూ.

"మావాడికి ప్రేస్టేజ్ ఇష్యూ అయిపోయింది. వాళ్ళ వలన ఇంత జరిగింది కదా. వాళ్ల సంగతి చూసేవరకు నిద్రపోనంటున్నాడు." అన్నాడు మహేష్ నవ్వుతూ.

లోపలికి వెళ్లి చూసారు.

కంప్యూటర్ ఆన్ చేయబోయాడు మహేష్.

కిషోర్ సీపీయూ చెక్ చేసాడు.


"వేస్ట్‌రా హార్డ్ డిస్క్ లేదు!" అన్నాడు.

మంచంమీద, షెల్ఫ్‌లో ఏమైనా కాగితాలు ఉన్నాయేమో అందరూ వెతుకుతున్నారు.

స్వాతి మాత్రం డస్ట్‌బిన్ కోసం చూసింది.

## మనిషికి ఆకలి లేకపోతే...

**ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్**







అది రూమ్ వెనకవైపు బాల్కనీలో ఉంది. డస్ట్‌బిన్ తిరగేసి...ఆ చెత్త అంతా చూస్తుండగా...వెనకాలే కిషోర్, మహేష్ ఇద్దరూ వచ్చారు.

"ఎందుకు ఇది చూస్తున్నావు?" అడిగాడు మహేష్.


"హ్యూమన్ సైకాలజీ. ఏదైనా పారేయాలనుకుంటే వేసేది డస్ట్‌బిన్ లోనేగా. ఏమైనా దొరుకుతుందేమోనని..." అంది స్వాతి.

చూసావా అంటూ కిషోర్ గర్వంగా కళ్ళు పైకెగరేసి మహేష్ వైపు చూసాడు.

స్వాతి ఒక కాగితం పట్టుకుని లేచింది. **(సశేషం)**

# ఫాదర్ ఆఫ్ ఇండియన్ కామిక్ బుక్స్

# బుజ్జాయి



**ఫాదర్ ఆఫ్ ఇండియన్ కామిక్ బుక్స్ అని పిలవబడే బుజ్జాయిగారు భారతదేశంలోనే మొట్టమొదటి కామిక్ సృష్టికర్త! అంతేకాకుండా ఆయన తెలుగువారి హృదయాలలో చిరస్థాయిగా చిరంజీవి అయిన కవి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి తనయులు! సెప్టెంబర్ నెలలో ఆయన పుట్టినరోజు సందర్భంగా మన బుజ్జాయిగారి ప్రయాణాన్ని ఒకసారి పరికిద్దామా?**

**1931** సెప్టెంబరు 11వ తేదీన 'దేవులపల్లి 'అనే సాహితీ పూల వనం లో ఓ కొత్త మొక్క మొలకెత్తింది.

ఇది ఇన్నాళ్లు పరిమళాలు విరజిమ్ముతూ ప్రశంసలు పొందుతున్న మల్లెతీగో ... మాలతీలతో కాదు!

జమీందారీ ఆస్థానాల సంపదల్లో పులకించిన సంపెంగ పున్నాగ సారస్వత సుమ పరివారం కాదు... ఈ కొత్త మొలక... పుట్టిన కొద్ది రోజులకే... ' చిత్ర-విచిత్ర ' పరిమళాలు వెదజల్లుతూ మురిసిపోతున్న కొత్త రకం పువ్వు.

తండ్రిగారు మహాకవి దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి గారు... వారు తెలుగు అమ్మ కురులలో నిలిచి మురిపిస్తున్న మరు మల్లెచెండు!

తెలుగు లోకమంతా జేజేలు అందుకుంటున్న నవ్య సాహితీ భగీరథుడు!

ఆయన తనదైన సాహిత్య ప్రవాహంతో... ఒంపుసొంపుల వయ్యారాలతో తెలుగునాట ప్రతి చోట పాటలా పయనిస్తున్న వేళ... మూడేళ్ళ ప్రాయం నుంచి తాను ఓ పాయలా తోడు వెళ్ళాడు.

అలా అనడం కన్నా వేలు పట్టుకుని తండ్రి గారు తీసుకుని వెళ్ళారు.

ఇలా తండ్రి కూచిగా సాహితీ సభలకు వెళ్లి కూర్చున్నా... అక్కడ కవితా వైభవాన్ని ఆస్వాదించే... అభిప్రాయమూ లేదు... ఆ ప్రాయమూ కాదు.

బుజ్జి గిజ్జిగాడులా ఓ మూల ఒదిగి కూర్చోడం ఈ బుజ్జాయి పని.



అమ్మ,నాన్న, చెల్లెలుతో బుజ్జాయిగారు

అలా తండ్రి సభలకి వెళ్తూ వెళ్తూ 9,10 ఏళ్ళు వచ్చేశాయ్.

అప్పటివరకు అ ఆలు రావు అక్షరాభ్యాసం కాలేదు...

ఆ ధ్యాస తండ్రికి లేదు...

ఆ ఆశ కొడుకుకి లేదు!

కృష్ణశాస్త్రిగారి ఈ అలక్ష్యానికి... ఆలస్యానికి విస్తుపోయే వారు వీక్షకులు...

నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు...

అని తండ్రి కొడుకులు ఇద్దరు భావించేవారు ఏమో...

ఇలా సాహితీ యాత్ర చేస్తూనే ఉండేవారు. కానీ, చిరంజీవి దేవులపల్లి సుబ్బరాయ శాస్త్రికి ఈ పెద్ద పెద్ద ప్రయాణాలలో... సభలలో... వేదికలపై... కనిపించే నాన్నగారి స్నేహితులైన మహామహులైన ప్రముఖుల ముఖాలు వాళ్ల కవళికలు... చిన్న చిన్న గీతల లాంటి ముఖాల రేఖలు... చూపులతో గీసుకుని... తర్వాత గాలిలో వేళ్ళతో దిద్దుకుని...



భారత దేశంలో మొట్టమొదటి కామిక్ 'బానిసపిల్ల' (1948)

ఆ తర్వాత కాగితంపై చిత్రించి... తన నొసటి పై కొత్త రాతను రాసుకుంటూ చిత్రకారుడిగా బాట వేసుకున్నాడు.



కుటుంబ సభ్యులతో బుజ్జాయిగారు

తండ్రి కన్నా ముందుగా... ఆయన స్నేహితులు ఈ బుడతడులోని కళాలతని గుర్తించి...మీ వాడు ఇలా ఘటికుడు అవుతాడు అని కృష్ణశాస్త్రి గారికి చేరవేశారు.

కృష్ణశాస్త్రి గారు నవ్వుకున్నారు.

నాకు తెలుసు అనుకున్నట్టు నవ్వారు... ఎవరికీ ఏది ఇష్టం అయితే ఆ పని చేయాలి! ఇది చెయ్యి అని... ఎవరు ఎవరిని ఎప్పుడు శాసించకూడదు.

'నా ఇచ్ఛ...యే కాక నాకేటి వెరపు'

తర్వాత్తర్వాత కూడా కొడుకు ఏం చేస్తానంటే... అదే చేయనిచ్చారు.

సినిమా పోస్టర్లు చూసి అక్షరాలు కూలబలుక్కుంటున్నాడు అని తెలుసుకుని... ఆ పద్ధతి నచ్చింది అన్నమాట.. 'తథాస్తు' అనుకున్నారు.

లేదంటే... తన పదిహేడవ ఏట... భారత దేశంలో మొట్టమొదటిసారి తెలుగు భాషలో కామిక్ స్టోరీలు బొమ్మలు వేయాలనీ...దానికి అనుగుణంగా తనకు తెలుసున్న కథ రాయాలనీ... రాసి పక్కన పడేయకుండా అచ్చు వేయాలనీ...

'ఎవరు నేర్పేరమ్మ ... ఈ కొమ్మకు/
పూలిమ్మనీ రెమ్మ రెమ్మకు'

అది కృష్ణశాస్త్రి గారి స్ట్రేటజీ!

ఆయన స్వతహాగా కొత్త పోకడల భావ కవిత్వాన్ని నవ్య సాహిత్యాన్ని సృజించి...ప్రేమించి.. స్వేచ్ఛా గీతాన్ని ఆలపించమని ప్రేరేపించిన అనుభూతి కవి.



కార్టూనిస్టు మిత్రులు శ్రీయుతులు సరసి, ఓనావ, రామకృష్ణ, ఆకుండి సాయిరాం, రాంపా, చంద్ర, సత్యమూర్తి,బాలి గార్లతో బుజ్జాయి

ఆ తండ్రిగారికవిత్వం రాలేదు...

కానీ తండ్రి ప్రభావం బుజ్జాయి మీద బలంగానే పడింది. ఆయన ఇచ్ఛా పూర్వకమైన స్వేచ్ఛగానే కామిక్ పుస్తకాలు ప్రచురించారు. ఆయన మొదటి బొమ్మల పుస్తకం- 'బానిస పిల్ల' బహుశ సిండ్రెల్లా కథ ప్రేరణతో వేసి ఉండొచ్చు.

తెలుగులో ఏం చదివారు... ఏం చదవలేదు అనేది మనం లెక్కపెట్టక్కరలేదు... ఇంగ్లీషులో సినిమాలు చూడటం మాత్రం ఆయనకి చాలా లౌకిక జ్ఞానం ఇచ్చిన త్రోవ.

భారతదేశంలో మొట్టమొదటిసారి కేవలం తెలుగు భాషలో మాత్రం కామిక్ పుస్తకం విడుదలైతే అది మన తెలుగువాడైన బుజ్జాయి ప్రచురించటం గర్వకారణమైన విషయం.

ఈయన తర్వాతే మిగిలిన భాషలలో ఇలా కామిక్ బుక్కులు తయారయ్యాయి.

తెలుగు ఇంగ్లీషు ఇతర భారతీయ భాషల పత్రికలు అన్నింటికీ కామిక్కథలు వేశారు.

అంతేకాకుండా కార్టూన్ సిండికేట్‌లు కూడా అన్ని భాషల్లోనూ వచ్చాయి.

తెలుగు ఇంగ్లీష్‌లోనే కాక తమిళ, కన్నడ, హిందీ, భాషలలో దాదాపు వందకు పైగా కామిక్ బొమ్మల కథల పుస్తకాలు రూపొందించి ప్రచురించారు.

ద ఇలస్ట్రేటెడ్ వీక్లీ, ఆనంద వికటన్, పత్రికలతో పాటు ఆంధ్రజ్యోతి,ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఉదయం, యువ, చందమామ పత్రికలు కథలు కార్టూన్లు ప్రచురించాయి.

పంచతంత్రం, అల్లావుద్దీన్ అద్భుతదీపం, రామాయణం, మహాభారతం లాంటి పౌరాణిక కథలు, డిటెక్టివ్ కథలు... వీరు చిత్రించారు. కందుకూరి వీరేశలింగం పంతులు గారి మీద పరిపూర్ణ జీవన చిత్ర కథని పిల్లల కోసం చిత్రీకరించడం ఒక అద్భుతమైన ప్రయోగం.

బాపు గారి 'బుడుగు' లాగే వీరి 'డుంబు' చిన్నారి హీరోగా బాగా పాపులర్ అయ్యాడు.


పిల్లల పువ్వులు, ఆకాశం... లాంటి చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా గీసిన బొమ్మల పుస్తకానికి 1959 నుంచి వరుసగా మూడు సంవత్సరాలు భారత ప్రభుత్వం బాలసాహిత్య అవార్డు ఇచ్చింది.

**ఆ**యన నవ్య సాహిత్య వైతాళికుడు దేవులపల్లి కృష్ణశాస్త్రి గారబ్బాయి. మహాకవి, చిత్రకారుడు అడవి బాపిరాజు గారి ఒళ్ళో ఆడుకున్నాడు. ఆధునిక కవితా వైతాళికుడు శ్రీశ్రీ ఆయన్ని ఎత్తుకు తిప్పి, బుజ్జగించి, బిస్కట్లు తినిపించాడు. రవీంద్రనాథ్ ఠాగూర్ గారి కాళ్ళమీద తలపెట్టి సామర్లకోట స్టేషన్‌లో అభివందనం చేసారు. విశ్వనాథ చేత తిట్లు తిన్నాడు. కాటూరి వారు పెళ్లి సంబంధం కుదిర్చారు.

తెలుగు సాహిత్యంలో మొదటి సంకలనం 'వైతాళికులు' సృష్టించిన ముద్దుకృష్ణ. శ్రీరంగం నారాయణ బాబులతో సంవత్సరాల తరబడి ఒకే యింట్లో కలిసి జీవించారు. అంతర్జాతీయ ఖ్యాతిని గడించిన రచయిత పాలగుమ్మి పద్మరాజుగారితో కలిసి కోకొల్లలుగా ఇంగ్లీషు చిత్రాలు చూసారు. ఆయన చేత ఒకే ఒక్క డిటెక్టివ్ నవల రాయించారు.


బి.యన్.రెడ్డిగారు ఆయన్ని సినిమాల్లో ఆర్ట్ డైరెక్టర్‌ని చేయాలని ప్రయత్నాలు చేసారు.

**- గొల్లపూడి మారుతీరావు**




**ఆంధ్రప్రభ వారపత్రికలో ధారావాహికంగా వచ్చిన కార్టూన్ స్ట్రిప్'డుంబు'. తమిళం హిందీ భాషలలో కూడా ప్రచురితమైంది.**

*1946లో మేము అప్పుడే మద్రాసు మకాం మార్చిన రోజులవి. ఒకరోజు నేనూ శ్రీ తిరుపతిగారు ఎలియట్స్ రోడ్డులో (అంటే ఇప్పుడు రాధాకృష్ణ రోడ్డులో) నడిచి వెడుతున్నాము. ఆ రోజుల్లో 5-10 నిముషాలకో కారు వెళ్ళేది. ఒక కారు వెళుతోంది. అందులో శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణగారు ఉన్నారు. ఆయనకి తిరుపతిగారు తెలుసు. ఆయన్ని చూసి కారాపి ఇద్దరినీ ఎక్కించుకుని ఇప్పుడు ఎడ్వర్డ్ ఇలియట్స్‌రోడ్‌లో ఉన్న 'గిరిజ' అనే తన ఇంటికి తీసుకొచ్చారు. హాలులో మేం కూచున్నాం. కొంతసేపటికి ఆయన లోపలికి వెళ్లి వచ్చారు. "ఏమిటి విశేషాలు తిరుపతీ?" అని అడిగారు.*



*ఏదో పిచ్చాపాటీ మాట్లాడి, తరువాత- "ఈ కుర్రాడెవరు?" అని అడిగారు. "వీడు మన కృష్ణశాస్త్రి కొడుకు. చాలా మంచి ఆర్టిస్టు. మీరు అలా కూచుంటే మీ 'పెన్సిల్ స్కెచ్' ఇట్టే వేసేస్తాడు" అన్నారు. అప్పుడు వారి 'పెన్సిల్ స్కెచ్' వేసాను. దాని మీద వారు 'ఆటోగ్రాఫ్' చేసారు. అది ఇంకా నా దగ్గరుంది. ఆ రోజు నాకు తెలియదు. వారు భారత రాష్ట్రపతి అవుతారని, మరి 17 ఏళ్ళ తరువాత నాకు కొడుకు పుడతాడనీ, మరి 50 ఏళ్ళ తరువాత వారి ముని మనవరాల్ని వివాహం చేసుకుంటాడనీ ఊహించలేదు.*

**(బుజ్జాయిగారి 'నాన్న నేను' పుస్తకం నుంచి...)**




అలాగే 1992లో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ బాలబంధు అవార్డుతో గౌరవించింది.

దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు తమ కుమారుడి సర్వతోముఖాభివృద్ధిని చూసి పుత్రోత్సాహం పొందుతూ పరిపూర్ణ జీవితాన్ని అనుభవించారు. తండ్రిగారి ఆశీర్వాదం అందుకుంటూ నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో బుజ్జాయిగారు తెలుగు చిత్ర కళారంగానికి అద్వితీయమైన ధ్వజస్తంభం అంత మహోన్నతమైన స్థాయిని గుర్తు చేసుకుంటూ... మన్ననలందుతూ ఉండాలని...

జన్మదిన శుభాకాంక్షలు. -బ్నిం

ఇది జరిగినప్పుడు నాకు నాలుగైదేళ్ళు ఉంటాయి. శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ గారు కలకత్తా నుంచి మద్రాసు వెడుతున్నారని మా నాన్నగారికి తెలిసింది. ఆ రోజు నన్ను వెంట బెట్టుకుని సామర్లకోటకి వెళ్ళారు. మద్రాసు మెయిల్ అక్కడ 15 నిముషాలు ఆగుతుంది.

మొదటి తరగతి కంపార్టుమెంట్ వెతుక్కుంటూ వెళ్లాము. శ్రీ ఠాగూర్‌గారు తలుపు తీసుకుని ద్వారం దగ్గర నిలబడ్డాడు.

తెల్లటి గెడ్డం, గిరజాలు, కాళ్ళవరకూ పెద్ద కోటు. మా నాన్న, నేను ఆయన దగ్గరగా వెళ్లాము. మా నాన్న ఏం మాట్లాడారో నాకు తెలియదు.

కానీ మరుక్షణంలో నన్ను, నాన్న ఆయన కాళ్ళమీద పడుకోబెట్టారు. ఈ సంఘటన ఇప్పటికీ స్పష్టంగా జ్ఞాపకం ఉంది.

**(బుజ్జాయిగారి 'నాన్న నేను' పుస్తకం నుంచి)**

## తొంభై వసంతాల 'బుజ్జాయి'!

భారతీయ కామిక్ పుస్తకాల పితామహుడు... చెన్నై నగరంలో నివసిస్తున్న తొంభైయేళ్ల తెలుగు వ్యక్తి ఆయన. ప్రపంచంలోని ప్రతీ తెలుగువాడూ ఎంతగానో అభిమానించే సుప్రసిద్ధ ఆధునిక భావకవి కుమారుడు. నేను ఎవరి గురించైతే మాట్లాడుతున్నానో ఆయన 1940లలో భారతదేశంలో కామిక్ పుస్తకాలకే కాదు నాకు కూడా జన్మనిచ్చిన వ్యక్తి.


కృష్ణశాస్త్రి దేవులపల్లి

నా చోటు నుంచి చూసినప్పుడు ఎంతో పెద్దగా కనిపించే చిన్నారి వ్యక్తి ఆయన. నేను నా చిన్నప్పుడు చూసిన ఆయన స్టుడియోలోని శాశ్వత చిత్రం ఇది– చిత్రరచనకు ఉపయోగించే ఏటవాలు బల్లకూ హాస్యంతో నిండిపోయిన కప్‌బోర్డుకూ మధ్య ఇరుకైన ప్రదేశంలో డ్రాయింగ్ చేసే చేతికి అడ్డుపడకుండా ఎడమ పక్కన వుంటుంది. ఆ కప్‌బోర్డులో వందలాది కామిక్ పుస్తకాలుంటాయి.

ఆయన తండ్రి కవి దేవులపల్లి కృష్ణ శాస్త్రి మహా స్వేచ్ఛాప్రియుడు, తన కుమారుడు తనతోపాటు తిరుగుతూ, సాహితీ సమావేశాలకు హాజరవుతూ వుంటే చాలు విద్యాబుద్ధులు అవే అబ్బుతాయి అని నమ్మేవారు. ఆ పిల్లవాడికి కావలసినంత సమయం వుండేది. బర్నే హొగర్త్ త్రీడైమెన్షనల్ 'టార్జాన్' చిత్రాలు అతడిని విపరీతంగా ఆకట్టుకునేవి. నిగూఢంగా అనిపించే వాటిని దాదాపు ఔపోసన పట్టారు. వాటిపై అంతులేని ప్రయోగాలు చేశారు. అలా అలా ఆయన కామిక్ పుస్తకాలు గీయడానికి, రాయడానికీ సంసిద్ధులయ్యారు.

బొమ్మలు గీస్తున్నప్పుడు మా నాన్నను చూడటం అంటే ఏదో ఇంద్రజాలాన్ని అతి సమీపం నుంచి వీక్షిస్తున్నట్టుగా అనిపించేది నాకు.

పాఠశాల మొహం చూసి ఎరగని పదహారేళ్ల పిల్లవాడు ఈ విధంగా తన తొలి సచిత్ర రచనను కామిక్ పుస్తకంగా రూపొందించారు. ఆ కామిక్ పుస్తకం పేరు 'బానిస పిల్ల'. దానిని పట్టుకుని వివిధ పత్రికల కార్యాలచుట్టూ తిరిగారు. కానీ ఒక్కరూ ప్రచురణకు తీసుకోలేదు. 'భారతీయ కథతో తీసుకురా చూద్దాం, ఇది బొత్తిగా విదేశీయంగా వుంది' అన్నారు పత్రికా సంపాదకులు.

ఆ యువ చిత్రకారుడు ఏమాత్రం నిరాశ పడకుండా తన తొలి కామిక్‌ని తనే స్వయంగా ప్రచురించాలని నిర్ణయించుకున్నారు. కానీ అందుకు డబ్బేది? తండ్రిని అడగాలంటే జంకు. లైటు వెలిగింది. ఒక స్పాన్సరర్‌ని సంపాదించుకోగలిగితే చాలు. పబ్లిషర్‌గా తన పేరుతో పాటు ఆ వ్యాపారవేత్తపేరును కూడా కలపవచ్చు. ఆ విధంగా మొట్టమొదటిసారిగా 'బుజ్జాయి -రామ్ పబ్లికేషన్' పేరుతో వెయ్యి కాపీలను ప్రచురించారు. ముద్రణాలయం నుంచే ఆ వెయ్యి కాపీలు నేరుగా అమ్ముడు పోయాయి. ఆ విధంగా తెలుగులో మొట్టమొదటి కామిక్ పుస్తకం వెలుగు చూసింది.

ఆ ఆర్టిస్ట్ ఇప్పుడు అన్ని విధాలుగా పరిపూర్ణ వ్యక్తిగా ఎదిగారు. అవార్డులు అందుకున్న అనేక పిల్లల పుస్తకాలను ప్రచురించారు. తన తండ్రిగారి కోసం కాకుండా ప్రత్యేకించి తన కోసం వచ్చే వాళ్ల సంఖ్య పెరిగిపోయింది. 'డుంబు' ఆయన కామిక్ పాత్ర సుప్రసిద్ధమయింది, లక్షలాది తెలుగు హృదయాలను కొల్లగొట్టింది,

పెద్దయ్యాక నేను కూడా పిల్లల చిత్రకారుడిని కావాలనుకుంటున్నాను అని ఆయనకు చెప్పాను. అప్పుడాయన నాకు మూడు అంశాలను చెప్పారు. చిన్న పిల్లల చిత్రరచనలో భావ వ్యక్తీకరణ అనేది అత్యంత కీలకమైనది. అంటే నేను చిత్రిస్తున్నప్పుడు ఒక గీత తప్పుగా వస్తున్నా అది మరవకూడదన్నమాట. ఆయన ఎక్కడ నా ముద్ది మీద తంతారో అన్న భయంతో నేను మళ్లీ ఆర్టిస్టును అవుతానన్న మాటని ఆయన వద్ద ఎత్తలేదు.




**గౌ**రవనీయులు మా నాన్న గారు శ్రీ దేవులపల్లి సుబ్బరాయ శాస్త్రి గారి 90 వ జన్మదిన శుభాకాంక్షలు... నమస్కారములు. హేపీ బర్త్ డే!

"ఫాదర్ ఆఫ్ ఇండియన్ కామిక్స్" వేసిన బొమ్మల కథలలో నాకు ఎంతో ఇష్టమైనది పంచతంత్రం. పక్షులకు, జంతువులకు జీవమిచ్చి, వాని చేత నీతులు, లోకోక్తులు పలికించి, మిత్రలాభం, మిత్రబేధం, జీవిత సత్యాలు చూపించి పిల్లలందరినీ ఆకట్టుకొనేలా బొమ్మలు గీశారు. బాల్యంలో ఆయన హోమ్ ఆఫీసులో ప్యాలెట్, వాటర్ కలర్స్, కుంచెలు, ఇవన్నీ శ్రద్ధగా పరీక్ష చేస్తూ, బొమ్మలు వేస్తుంటే పిల్లలం ముగ్గురమూ ఆనందపడేవారము.

మా నాన్నగారితో నాకు మరపురాని సంఘటన, ఆయనతో లాస్ ఏంజలీస్‌లో, ఫిల్మ్ స్టూడియోలలో ఆయనకు ప్రియమైన నటీ నటుల చిత్రాలు చూడటము. మరొక సంఘటన, నాతో మా అమ్మ, నాన్న గార్లు నేను పీ.యూ.సీ. పరీక్షలు రాస్తుంటే, నాకు ధైర్యంగా ఉంటుందని హాలు బయట కారులో వెయిట్ చేయటము.

నాన్నగారు చదువుకోకపోయినా తనే స్వయంగా తెలుగు, ఆంగ్ల భాషలు నేర్చుకొని, మహాభారతం బొమ్మల కథ రచించారు. ఆయన దయ వలనే మా ముగ్గురికీ విద్యాసక్తి, విద్యాభ్యాసము అలవడ్డాయి. వృద్ధాప్యంలో కూడా చిరునవ్వుతో, నన్నూ, ఎంతో ఇష్టంగా కొడుకు అన్న భావంతో మా వారినీ పలకరిస్తారు. పరమాత్ముడు మా నాన్న గారిని అన్ని విధాలా దీవించి, కాపాడాలి అని మేము ముగ్గురమూ ఎల్లెప్పుడూ ప్రార్థిస్తాము.


**-శ్రీమతి రేవతి (బుజ్జాయిగారి అమ్మాయి)**



మాయాగుర్రం (1951) ఆంధ్రప్రభ వారపత్రిక మొదటి సంచిక నుంచి ధారావాహికగా ప్రచురితమైన బొమ్మల కథ

**నే**ను కాకినాడలో ఉన్నప్పుడే బొమ్మలు వేసేవాణ్ణి. మా బావ శ్రీ ప్రభాకరం ఐడియాలు ఇచ్చి నా చేత బొమ్మలు వేయించి వాటికి శీర్షికలు ఉంచి పత్రికలకు పంపించేవారు. నా మొదటి బొమ్మ 'ఆంధ్ర మహిళ' అనే మాసపత్రికలో ప్రచురితమయింది.

మద్రాసు వెళ్ళినప్పుడు శ్రీమతి దుర్గాబాయి గారిని కలిసాము. 'ఆంధ్రమహిళ' లో నా బొమ్మలు ప్రచురించినందుకు గాను రూ.25 చెక్కు ఇచ్చారు. ఇదే నా బొమ్మలకి వచ్చిన మొదటి ఆదాయం. **(బుజ్జాయిగారి 'నాన్న నేను' పుస్తకం నుంచి...)**




**యువ ప్రారంభ సంచిక**

**ఆ** రోజుల్లోనే మా బాబాజీ, వాడి స్నేహితులు కొంతమంది కలిసి సెక్స్టన్ అని బ్లేక్ లైబ్రరీ మొదలుపెట్టారు. ఎక్కడ బ్లేక్ పుస్తకాలు దొరికినా అవి అందరూ చందాలు వేసుకుని కొనుక్కునేవాళ్ళు. మా బాబాజీ నాకు చదివి వినిపించేవాడు. తరువాత నెమ్మదిగా నేను కూడబలుక్కుని కామిక్స్ చదవడం మొదలు పెట్టాక ఎస్.బి.బుక్స్ కూడా చదవడం ఆరంభించాను.

బొమ్మల కథ మీద మోజు ఎక్కువ అయింది. పానగల్ పార్క్ దగ్గర ఒక ప్రావిజన్ స్టోర్ తెలుగు వాళ్ళెవరో ఆరంభించారని తెలిసింది. ఒకరోజు అక్కడికి వెళ్లాము. అది పెట్టినవాడు మా రామం, నా క్లాస్‌మేట్.

రాము నాకంటే 7-8 ఏళ్ళు పెద్దవాడు. బాబూ నువ్వేం చేస్తున్నావంటే, నేను ఆర్టిస్ట్‌ని అని చెప్పాను. తరువాత బొమ్మల కథల మీద పెద్ద ఉపన్యాసం ఇచ్చాను. ఒక బొమ్మల కథ పుస్తకంగా వేస్తే చాలా అమ్ముడవచ్చు. చాలా లాభం వస్తుందని అతన్ని ఒప్పించాను. అతను "సరే డబ్బు నేను పెడతాను. బొమ్మల కథ వెయ్యి. పుస్తకంగా వేద్దాము, లాభాలు చెరిసగం" అన్నాడు. ఆఫీసు ఇక్కడ పెడదాము అన్నాడు. మన పబ్లికేషన్స్ పేరు బుజ్జాయిరామ్ పబ్లికేషన్స్ అన్నాడు. సరే అన్నాను. ఇది నా జీవితంలో పెద్ద మలుపు అని చెప్పాలి.

**(బుజ్జాయిగారి 'నాన్న నేను' పుస్తకం నుంచి)**

# ఎంజాయ్ జాయ్ బుజ్జాయ్


**బు**జ్జాయి గారిని రెండు మారులే కలిశాను. మొదటిసారి వారింట్లో, నాతో పాటు నా మిత్రులు గోపాలన్, మురళీ గార్లతో. వారింటికి వెళ్ళడం మా ముఖ్యోద్దేశం, వారినీ, వారి తండ్రి మహాకవి దేవులపల్లి క్రిష్ణ శాస్త్రి గారినీ సందర్శించి ధన్యజీవులు కావాలని. ఇరువురూ మాకు, మాకేమిటి ఏ తెలుగు వాడికైనా, ఏ భారతీయుడికైనా, దేవతా స్వరూపులే కదా!

మా నాయనమ్మ చెబుతుండేది. దివ్యలోకాలలో సంచరించే కిన్నెర, కింపురుష గంధర్వాదులు విలాస సంచార జీవనం గడుపుతూ భూలోకానికి అప్పుడప్పుడూ దిగివస్తారట. మానవులలో వారికి నచ్చినవారిని జల్లెడ వేసి వెతికి పట్టి, వారికి మానవాతీత శక్తులు ప్రసాదించి, వాళ్ళ చేత శిల్పాలు చెక్కించి, బొమ్మలు గీయించి, కవితలూ కథలూ రాయించి , పాటలు పాడించీ, వాటిని కనీవినీ ఆనందించి వెళ్ళిపోతారట.

మన జీవితంలో కొందరు అపూర్వ వ్యక్తులు తారసిల్లుతారు. వాళ్ళు సాధించిన పనులు చూసి సంభ్రమాశ్చర్యాలకి లోనవుతాము. ఆ రోజున (1977 వ సంవత్సరంలో), దేవులపల్లి వారు , తండ్రీ తనయులను ప్రత్యక్షంగా చూసి వారితో గడిపిన ఆ మధుర క్షణాలను జీవితాంతమూ మరిచిపోలేను. క్రిష్ణశాస్త్రిగారు మంచం మీద నడుం వాల్చి కూర్చుని, నా మిత్రుడు గోపాలన్ (తెలుగు పండితుడు) అడిగే ప్రశ్నలకి క్లుప్తమైన సమాధానాలు ఒక చిన్న నోట్ పాడ్ లో పెన్సిల్తో రాసి చెబుతుండగ, చూసి, నేను, నా పక్కన మురళీ, అవాక్కై పోయాము.

అప్పుడే గదిలోకి నీళ్ళ గ్లాసులు పట్టుకొచ్చిన బుజ్జాయి గారి వైపు నా దృష్టి మరలింది. ఈ మహానుభావుడిని కలవాలని, నా ఎన్నాళ్ళ ఆశో ఆ రోజు ఫలించింది.

అయిదు పదినిముషాల పాటు, మాట్లాడుకున్నాం. కాలేజీ లెక్చరర్ ఉద్యోగం చేస్తూ, కార్టూనిస్టుగా నిలదొక్కున్న నన్ను కలవడం వారికి ఆనందం కలిగించిందన్నారు. అది నా అదృష్టం... అని నేను చేతులు కట్టుకుని నించుంటే , నా భుజం తట్టి, చేతులు కట్టొద్దని చెప్పి తన సంస్కారం వెలిబుచ్చారు. అందరూ కార్టూనిస్టులు కాలేరన్నారు. నా గుండెలో దాగివున్న నా చిరకాల కోరిక, వారి ఒరిజినల్ బొమ్మలు చూడాలని, చెప్పాను.



గదిలోకి వెళ్ళి ఒక కట్ట డ్రాయింగులు పట్టుకొచ్చి చూపించారు. అద్భుతమైన నలుపు తెలుపు చిత్ర శిల్పాలు. ముగ్ధుడినై పోయాను. ఒక్కొక్క బొమ్మా బుజ్జాయిగారు వివరిస్తూ చూపిస్తుంటే, నేనూ, గోపాలూ, మురళీ ( తనూ కార్టూనిస్టే) కళ్ళింత పెద్దవి చేసుకుని వారి వైపు వంగి నుంచుండి పోయాము. వారి డ్రాఫ్ట్స్‌మాన్‌షిప్‌ను ఒక్క మాట లో వర్ణించలేను. ఆ క్రోక్విల్ స్ట్రోక్ స్పీడు, గీతల వంపు సొంపులు , కెమేరా యాంగిల్సూ, కథనమూ, శైలీ, బుజ్జాయి గారికే సాధ్యమని పించింది.

బాపూ గారి బొమ్మలని చూసినా నాకిదే అనుభూతి కలిగేది. ఇద్దరూ కామిక్ కార్టూన్ మాస్టర్లే. లైట్ అండ్ డార్క్ షేడింగ్ లో ఇద్దరూ ఎక్స్‌పర్ట్‌లే. తేడాలు పరీక్షగా చూస్తే గానీ తెలియవు. డ్రేపరీ మాట కొస్తే ఇద్దరిదీ వేరు, వేరు స్టయిలు. ఏ ఆర్ట్ స్కూలుకీ వెళ్ళని ఈ మహా చిత్ర కారులకీ అపూర్వ విద్య ఏ విధంగా అబ్బింది? ఈ ప్రశ్నకి సమాధానం... మా నాయనమ్మ చెప్పిన కథే అనిపిస్తుంది.

70, 80 దశకాలలో యానిమేషన్ చిత్రాల మీద జనం ఆసక్తి కనుబరిచారు. బుజ్జాయి గారూ, బాపూగారూ యానిమేషన్ గురించి ఆలోచించలేదా? ముఖ్యంగా అప్పటికే ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన పంచతంత్ర కథలు యానిమేషన్ కి పనికొస్తాయికదా అనీ నాకూ, మిత్రులు చంద్ర, తదితరులకి అనిపించింది. బాపూ గారినడిగాను.

బాపూ గారొక విషయం చెప్పారు.

తనూ, బుజ్జాయిగారూ ఇద్దరూ కలిసి ఒక ప్రపోసల్ పెట్టారుట, అయితే ఏ ప్రొడ్యూసరూ పెట్టుబడి పెట్టడానికి ముందుకు రాలేదట. ఈ కారణం గానే ఆ ప్రాజెక్ట్ విరమించుకోవలసి వచ్చిందని. తెలుగు ప్రేక్షకుల దురదృష్టం కాకపోతే ఏమిటి?

ఇంతటి మహాచిత్రకారులు, బుజ్జాయి, బాపూగార్లు కలిసి, యానిమేషన్ చేసి చూపిస్తామని ముందుకు వస్తే, ప్రొడ్యూసర్లు వెనుకంజ వేశారు.

కామిక్ కథలతో (వారికి ఫాదర్ ఆఫ్ ఇండియన్ కామిక్ బుక్స్ అనే పేరుంది) సరిపుచ్చుకున్నారు. తన ఆత్మకథ బొమ్మలకథ గా ఆశేష అభిమానలోకానికి వినయంగా సమర్పించుకున్నారు. వందలాది కామిక్ కథలతో ప్రపంచ ఖ్యాతి పొందారు. వాటి మూలంగా లభించిన ఆత్మానందంతో,కొడుకూ, కూతుళ్ళ రక్షణలో విశ్రాంతి జీవితం గడుపుతున్నారు.

తొంభై వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, బుజ్జాయిగారు నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా హాయిగా జీవించాలని, వందలాది తెలుగు కార్టూనిస్టులందరి తరఫునా మనస్ఫూర్తిగా సర్వేశ్వరుడిని ప్రార్థిస్తాను.

చిరకాలం, తెలుగు పాఠకుల గుండెల్లో పదిలమైన బుజ్జాయిగారి బొమ్మలని తలుచుకుంటూ ఎంజాయ్, జాయ్, బుజ్జాయ్ అని జే కొడదాం. **–జయదేవ్, కార్టూనిస్ట్.**

**ఫాదర్ ఆఫ్ ఇండియన్ కామిక్ బుక్స్ 'బుజ్జాయి' వ్యాసం ప్రచురణకు సహకరించిన శ్రీ పూర్ణచంద్రరావుగారికి, శ్రీ బ్నింగారికి, ప్రభాకర్ మందారగారికి, శ్రీజయదేవ్‌గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. –ఎడిటర్**



# భీమావతి పాకం

—కోటమర్తి రాధా హిమబిందు
7780188651

**సుందరి, సుబ్రహ్మణ్యం ఎంతో సంబరంగా ఉన్నారు... కారణం పెళ్లయిన తర్వాత సంవత్సరం నుండీ ఎంతో బలంగా కోరుకుంటున్న రెండు కోరికలూ రిటైర్ అయిన తర్వాత తీరాయి. కారు కొనుక్కోవడం... వంటమనిషిని పెట్టు కోవటం.**

**"థాంక్యూ అండీ! ఇద్దరి కోరికలు ఒకేసారి తీర్చారు!" తెగ సంబర పడిపోయింది సుందరి.**

"థాంక్స్ ఎందుకు సుందూ?! ఇద్దరం ఆనందంగా ఉండటమే కదా ముఖ్యం! రిటైర్ అయిపోయాను ఏదో ఒక మంచి ఇల్లు కట్టు కోగలిగాం! పిల్లల బాధ్యతలు తీరిపోయాయి!! వాళ్ళు చాలా దూరంగా ఉన్నారు. ఇంక దగ్గర అంటే ఒకరికి ఒకరమే కదా!! హాయిగా ఆనందంగా ఉందాం! తృప్తిగా కడుపునిండా తిని... కారులో తిరుగుతూ సంతోషంగా బ్రతికేద్దాం!"

"మనకూ చాలా మందిలా ఇంటి ముందు ఒక కారు!... పిచ్చి ఆనందంగా ఉంది. తెల్లగా ఎంత అందంగా ఉందో కారు. ఇంట్లో వండి పెట్టటానికి వంటమనిషి! మీరన్నట్లు మనకేం కష్టాలు ఉన్నాయని? సంతోషంగా బ్రతికేద్దాం ఇక అంతా మనకు సుఖం!... సుఖం!... అవునూ... ఇంతకూ వంటమనిషి పేరేంటి?"

"భీమావతి అట!"

✦ ✦ ✦

భీమావతి వచ్చి వారం రోజులు అవుతుంది.

సుందరికి ఇప్పుడు పని అంటూ ఏమాత్రం ఉండటం లేదు. పనమ్మాయి వచ్చి పనులు చేసి వెళ్తుంది. భీమావతి వంట చేసి పెడుతుంది... కాకపోతే తను తిని వడ్డిస్తుంది. ముందే అలా ఒప్పందం కుదిరింది... రాత్రి కోసం అని చపాతీలు చేసి హాట్‌ప్యాక్‌లో పెట్టి వెళుతుంది...చాలా హాయిగా ఉంది సుందరికి. సుబ్రహ్మణ్యానికి ఎప్పుడూ తినని రకరకాల రుచులతో కమ్మని భోజనం... పైగా సొంత మనిషిలా ప్రవర్తించడం...దగ్గరితనంగా మాట్లాడటం! పూజ గదిలో దీపం పెట్టి ఏవేవో పూజలు చేయడం నాణానికి రెండో వైపులా సీరియళ్లు సినిమాలు చూడటం... వ్యాఖ్యానాలు చేయడం. మొత్తమ్మీద ఆహ్లాదంగానే ఉంది వాళ్ళిద్దరికీ. భీమావతి వాళ్ల మనసుల్ని అంతగా కట్టిపడేసింది.

"బాగున్నావా సుబ్బూ!" అంటూ సుబ్రహ్మణ్యానికి అక్కయ్య వరుస అయ్యే పంకజాక్షి ఓ రోజు పొద్దున్నే దిగింది పెద్ద సూట్ కేసుతో.

రాకరాక వచ్చిన ఆ పెద్దావిడకు బోలెడన్ని మర్యాదలు చేసి ప్రేమ కురిపించారు సుందరి సుబ్రహ్మణ్యం.


"మీ బావగారికి ఆరోగ్యం బాగుండడం లేదురా! అక్కడ పరీక్షలన్నీ అయిపోయాయి! వేళకు తింటారు... చూడటానికి దుక్కలాగా బాగానే ఉంటారు కానీ... ఎప్పుడూ నీరసం అంటారు అదేంటో తెలియదు మరి... ఇక్కడ ఓసారి టెస్టులన్నీ చేయించాలి అనుకున్నా!"

"బావగారేరీ? నీకింకా అప్పటి మతిమరుపే నడుస్తుందానే...బావగారిని ఇంట్లో పెట్టి తాళం వేసి వచ్చావా?... ఆయన లేకుండా ఎవరికి టెస్ట్ చేయిస్తావే?! ఈ సూట్కేస్కా?!" విలాసంగా కాళ్లూపుతూ నోరు పెద్దగా తెరిచి ఇంకా పెద్దగా నవ్వాడు సుబ్రహ్మణ్యం.

"పోరా సబ్బూ!... నీ లల్లాయి మాటలూ నువ్వూనూ! వీధి మొదట్లో ఆటో దిగి కిరాణా కొట్టు దగ్గర వున్న ఆవిడని మీ ఇంటి అడ్రస్ అడిగారు బావగారు. ఆవిడ మీ వంటమనిషి భీమావతీ అట! ఇంకేముంది?... నన్ను ఇంటి దగ్గర దింపమని ఆటోవాడికి అడ్రస్ చెప్పి ముచ్చట్లలో మునిగారు ఇద్దరూ... నీకు తెలియనిదేముంది? మీ బావగారి జిహ్వ చాపల్యం! రమ్మంటే ఒక మటుకు రారు...అక్కడ ఓ చెట్టు క్రింద బండ ఉంటే దాని మీద కూర్చొని తీరిగ్గా మాట్లాడుకోవడం కూడా మొదలుపెట్టారు. ఆటోవాడు గొడవ చేస్తుంటే ఇక లాభం లేదు

మనిషికి ఆకలి లేకపోతే...

ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్



అనుకొని నేను వచ్చేసాను."

సుబ్రహ్మణ్యం తెరిచిన నోరు తెరిచినట్లు గానే ఉండిపోయింది.

"పెళ్లికి వెళ్తే మీరు వంట మనిషిని కుదుర్చు కున్నారని తెలిసింది... కారు కూడా కొన్నారని చెప్పారు. 'ఇబ్బందంటూ ఇంకేం ఉండదు గదరా! నిశ్చింతగా బయల్దేరి వచ్చేసాం!!"

"వదినగారూ! అన్నయ్యగారు అక్కడ వీధిలో కూర్చోవటం ఏంటి? ఇంటికన్నా రాకుండా ఆవిడతో మాట్లాడటం ఏంటి?... ఇలా ఏం బాగుంటుంది చెప్పండి? ఏవండి! మీరు వెళ్లి తీసుకురండి! ఎవరైనా చూస్తే బాగోదు చిలు వలు పలువలు చేసి మాట్లాడతారు!"

"ఎవరో ఏదో మాట్లాడ్తే నాకే భయం బెంగా లేవు ఆయన క్యారెక్టర్ మీద నాకు అంత నమ్మకం!" ధీమాగా అంది పంకజాక్షి.


"ఏమాత్రం పరిచయంలేని వాళ్లతో ఆ కబు ర్లేంటి? అవ్వ! అవ్వ!! నవ్విపోదురు గాక నాకేంటి అంటే ఎలా?... నేను వెళ్లి తీసుకు రావటం ఏంటి చండాలంగా..." చుర చుర చూశాడు సుందరివైపు సుబ్రహ్మణ్యం.

"నాకింత అన్నం పెట్టామ్మా సుందూ... ఈ లోగా ఫ్రెష్ అయి వస్తాను. పది గంటల రైలు ప్రయాణం... చచ్చి ఊరుకున్నాననుకో! నాకు టిఫిన్లు అంతగా అలవాటు లేదు. డైరెక్ట్ గా భోజనమే" అలలు అలలుగా నవ్వుకుంటూ బ్యాగ్ జిప్ జిర్రున లాగింది పంకజాక్షి.

భీమావతి పార్వతీశం ఇద్దరూ లోప లికి వచ్చారు.

"వచ్చారా! వెరీ గుడ్" అంటూ స్నానానికి వెళ్లి పోయింది పంక జాక్షి. ఇంకోఇద్దరు అక్కడ ఉన్నారన్న ధ్యాస లేకుండా ఒకరినొకరు చూసు కుంటూ వంటల గురించి మాట్లాడుకోసాగారు భీమావతి పార్వతీశం.

సుందరి సుబ్రమణ్యం అవాక్కై ఆ ఇద్దర్నీ మార్చి మార్చి చూస్తూ అలాగే చూస్తుండి పోయారు.



✦ ✦ ✦


పదిరోజుల తర్వాత పంకజాక్షి పార్వతీశం వెళ్ళిపోయారు. 'అమ్మయ్య' అనుకుంటున్న సమయంలో విసవిసా వచ్చింది భీమావతి.

"మీరు ఏంటండీ...ఏం తినరు? నేను చేయి తిరిగిన వంటమనిషిని అతి మామూలు వంటకే మీరు తెగ పొంగిపోతారు. మీ వాళ్ళ కున్న రుచులు ఇష్టాలు ఒక్కటి అయినా మీకు లేవు. పది రోజులు నా చేతి నిండుగా వండి పెట్టాను మళ్లీ మొదలైంది మీతో పాటు చప్పిడి తిండి... మీ తిండి నాకు సహించడం లేదు. ఓ నాలుక ఎన్ని రుచులు కోరుకుంటుంది ఉన్న మాట చెప్పాలి కదండీ నేను తిండికి మొహం వాచి పోతున్నాను ఎలా ఉండేదాన్ని ఎలా అవు తున్నాను? మంచిగా సుష్టుగా తినాలి అరా యించుకోవాలి ఏదో అయిపోతుంది అన్నట్లుగా ఎందుకింత పిట్ట పిట్ట వంటకాలు? పులుసులో బెల్లం వేయనీయరు.. వంకాయ పూర్ణంలో పచ్చి కొబ్బరి వేయనీయరు. ఎన్ని ఎన్నని ఇలా?... కమ్మగా భోజనం చేయాలి గానీ... అయినా వంట మనిషిని నేను... నాకు తెలుసు కదా! నాపై అజమాయిషీ ఏంటి?... ఒకే మాట చెప్తానండీ..మీ ఇష్టం వచ్చిన వంటకాలు అంటే నా వల్ల గాదు.. నా ఇష్టం వచ్చిన వంటకాలు అంటేనే నాకు కుదురుతుంది"

సుందరి సుబ్రహ్మణ్యం నిశ్చేష్టులై అలాగే చూస్తూ నిలుచుండిపోయారు. పంకజాక్షి పార్వతీశాన్ని పొగిడి విసురుగా వెళ్ళిపో యింది భీమావతి.

✦ ✦ ✦




రెండురోజులు గడిచాయి... ఈ రెండు రోజులు భీమావతి, సుందరి సుబ్రహ్మణ్యంతో చాలా ముక్తసరిగా ఉంది. సుందరి సుబ్రమణ్యం కూడా ఆవిడతో అలాగే ఉన్నారు. మూడో రోజు మధ్యాహ్నం ఇంటి ముందు రెండు ఆటోలు ఆగాయి.

'బిల బిల బిల పోదామా... జర జర జర జర పోదామా' అన్న టైపులో ఇంట్లోకి ఒక్కసారిగా అంతా దూసుకు వచ్చారు. టీవీ చూస్తున్న సుందరి సుబ్రహ్మణ్యం ఉలిక్కిపడి బిత్తరపోతూ లేచి నిల్చున్నారు.. గడపమీద తలవాల్చి పడుకున్న భీమావతి తోకమీద పడగెత్తిన తాచులా సర్రున లేచి నిల్చుంది.

"ఏం అత్తయ్యా! బాగున్నావా?... మామయ్యా గుర్తున్నామా?" అంటూ పరుగున వచ్చి కౌగలించుకుంది సుందరిని శ్రీవల్లి.

అంత బెటాలియన్ వచ్చేసరికి విస్తుపోతూ చూస్తూనే ఉన్నాడు సుబ్రహ్మణ్యం.

"పెళ్లికి వచ్చాం అత్తయ్యా... మీకు తెలుసు గదా మామగారు, అత్తగారు, ఆడపడుచు, మా అన్నయ్య గారు, బావగారు, తోటికోడలు, వాళ్ళ పిల్లలు... ఏం లేదు మామయ్యా రేపు పదకొండు గంటలకి మా అత్తగారి చిన్నాన్న కూతురు కొడుకు పెళ్లి... అంతా రావాలని ఫోన్లలో ఒకటే గొడవ ఈమధ్య పంకజం పెద్దమ్మ వాళ్ళు వచ్చారట కదా! బ్రహ్మాండమైన వంటమనిషి ఉంది... కారు కూడా కొన్నారు అని చెప్పింది. ఏం లేదు గానీ అత్తయ్యా రేపు పెళ్లి ఉంది రెండు రోజుల తర్వాత సరస్వతి అత్త అన్నయ్య కొడుకు ఉపనయనం...కూతురి పెళ్లి. అదీ ఇక్కడే. మళ్లీ ఒక రోజు గ్యాప్‌తో సంగమేశ్వర బాబాయ్ కొడుకు పెళ్లి... ఆ తర్వాత రెండురోజులకే మా ఆడపడుచు ఆడపడుచు గృహప్రవేశం..."

'ఆ తర్వాత రెండు రోజులకే మా ఇద్దరికీ కర్మకాండలు...ఏంలేదు ఏంలేదు అంటూనే బాగానే చెబుతున్నావు. చంటి పిల్లాడికి ఇంజక్షన్ ఇస్తున్నట్లు బాగానే బులిపిస్తున్నావ్!' కసిగా గొణుక్కున్నాడు సుబ్రహ్మణ్యం.

పిల్లలు ఇల్లంతా తిరుగుతూ గోలగోల... వాళ్లకి కాపలాదారుగా సుందరి. అంతా ఎంతో తెలిసినవాళ్లు అయినట్లు పేరుపేరునా పలుకరించింది. ఐదు నిమిషాల్లోనే భీమావతి వారందరి మనిషి అయిపోయింది.

"మామయ్యా! మిమ్మల్ని ఇబ్బంది పెట్టం! ఓ వారం రోజులు కారు మీది కాదు అనుకోండి... మా బావగారికి కీస్ ఇస్తే చాలు!"

"అమ్మో! కారు నేను ఇవ్వను!" కంగారుగా అనేసాడు సుబ్రహ్మణ్యం.

"మరి ఇంతమందిని డ్రాప్ చేసి తిరిగి తీసుకురాగలరా? మీ ఇల్లే మాకు హెడ్ ఆఫీస్!" కిలకిల నవ్వింది శ్రీవల్లి.

✦ ✦ ✦

ఒక్కోరోజు ఒక్కో విచిత్రంగా అనిపించింది సుందరి సుబ్రమణ్యానికి.

కరెక్ట్ సమయానికి 'పోలో' మంటూ కారులో రెండు మూడు ట్రిప్పులు వేయించుకోవటం..ఏదో మ...మ... అన్పించి తిరిగి రావటం... కాఫీలు, టిఫిన్స్, స్నాక్స్ అంటూ వాళ్ళు ఏవేవో కోరటం.. భీమావతి రెచ్చిపోయి చేసిపెట్టటం.

✦ ✦ ✦

మనిషికి ఆకలి లేకపోతే...

**ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్**



"అబ్బ! ఎంత తొందరగా గడిచిపోయాయో ఈ పది రోజులు... అసలు వెళ్లబుద్దే గావటం లేదు. అంతా మీ వంట మహత్యం... చేతిలో కారు..."

"త్వరలో మళ్ళీ రండి... మీరు పరాయివాళ్లా ఏంటి? వస్తూపోతూ ఉంటేనే బంధాలు గట్టి పడతాయి" అంటూ వాళ్లను ప్రేమగా సాగ నంపి వెనక్కు వచ్చి ముభావంగా మునగ తీసు కుని గడప దగ్గర మేనువాల్చింది భీమావతి.

సుందరి సుబ్రహ్మణ్యానికి పీకలదాకా కోపం వచ్చింది కానీ... భీమావతిని ఏమీ అనలేక పోయారు. రోజులు గడుస్తున్నాయి. భీమావతి గజ్జెలగుర్రంలా అయింది కారణం బంధు జనం. వేళాపాళా లేకుండా రావటం రోజుల తరబడి తిష్ట వేయడం...వాళ్లకు ఇష్టమైన రక రకాల పిండివంటలు చేయించుకొని తిన టం... ఇళ్లకు కూడా తీసుకెళ్లటం...ఇలా గడిచిపోతున్నాయి రోజులు. ఆరోగ్యాలు బాగా లేనివాళ్ళు, పిల్లల్ని కాలేజీలో చేర్పించేవాళ్ళు, పిల్లలకు పెళ్లి చూపులు, సంబంధాలు కుదుర్చు కునే వాళ్ళు, ఇలా ఏదో కారణంగా జనం... జనం! వీళ్ల ఇంట్లోనే ఏదో ఫంక్షన్ ఉంది అని అనిపించేలా ఎప్పుడూ రద్దీ. సుందరి సుబ్రహ్మ ణ్యానికి కనీసంగా దొరికే భోజనం కూడా కరువైంది. దానికి తోడు డ్రైవర్ డ్యూటీ.

✦ ✦ ✦

"ఏంటే సుందూ! చుట్టాలు వస్తున్నారు పోతు న్నారు అసలు ఇల్లు ఎవరిది? భీముడులాంటి భీమావతి స్వతంత్రంగా హక్కుదారుగా ఇల్లం తా నాదే అన్నట్లుగా తిరగటం ఏంటి? మనది కేవలం ప్రేక్షకపాత్రేనా?"

"అదే నాకూ అర్థం కావట్లేదండీ!"

"ఆవిడ ఇంట్లో మనం ఉంటున్నామా? మన ఇంట్లో ఆవిడ ఉంటుందా? ఇదివరకే నయం! చపాతీలు చేసి ఇంటికి వెళ్లిపోయేది... ఇప్పుడు ఇంట్లోనే ఉండి పోతుంది. మనం ఉండమ న్నామా? అచ్చట్లు ముచ్చట్లతో వచ్చే బంధు జనాలతో ఉంటూ అలా అలవాటు పడి పోయింది. నువ్వు గమనించావో లేదో... వచ్చినవాళ్ళు చాటుగా ఈవిడకి డబ్బు ఇచ్చి వెళ్తున్నారు" రోషంగా ఆవేశంగా ఎగిరెగిరి పడ్డాడు సుబ్రహ్మణ్యం.

–"నేనూ అన్నీ గమనిస్తున్నాను నాదో ఐడియా! మనం కారు అమ్మేద్దాం. అవసరాన్ని బట్టి క్యాబ్ లో తిరుగుదాం... వంట మనిషిని తీసేద్దాం. ఇదేసరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకో వటం అంటే!... అదిగో వస్తుంది...నేను మాట్లాడతాను" అంటూ...

"భీమావతీ! వచ్చేనెల నుండి జీతం వెయ్యి రూపాయలు పెంచమని అడిగావు కదా మేము అంత ఇవ్వలేములే. రేపటినుండి వంటకు నువ్వు రానవసరం లేదు. మన ఊళ్ళోకి కొత్తగా కేటరర్స్ వచ్చారు కదా... వాళ్ళు మాకోసం క్యారియర్ పంపుతామని అన్నారు."

"అవునా! అలాగే కానీయండి. ఇప్పుడే వెళ్ళి పోతాను. నాకు ఇంకో ఇల్లు రెడీగా వుంది!" అంటూ ఆపూట వంట చేయకుండానే హ్యాపీగా వెనక్కు తిరిగి గుమ్మం దాటింది భీమావతి.


అంతే! ఇంటిముందు రెండు టాక్సీలు ఆగాయి... పరుగున గుమ్మం దాకా వచ్చి చూసారు సుందరి సుబ్రహ్మణ్యం. రెండు టాక్సీలనుండి ఎనిమిదిమంది దిగారు.

ఒక్క క్షణం ఆగింది భీమావతి.

అయోమయంగా చూస్తూ నిలుచున్న ఆ ఇద్దర్నీ కవ్వింపుగా చూసింది.

ఆ తర్వాత విలాసంగా చేతులు ఊపు కుంటూ వెళ్ళిపోతున్న భీమావతిని పిలవాలో వద్దో తెలియని అయో మయ స్థితిలో వున్న ఆ ఇద్దరికి వచ్చినవాళ్ళ పలుకరింపులు ఏ మాత్రం వినిపించలేదు.


**మనిషికి ఆకలి లేకపోతే... / ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్**




**మనిషికి ఆకలి లేకపోతే... / ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్**





ప్రముఖ హాస్యనటులు, రచయిత

# జెన్నీ ఫన్ ప్రశ్నలకు- సుదర్శనమ్ పంచ్ సమాధానాలు

*Cartoons: Nagisetty*

✦ ధనత్రయోదశి రోజున మా ఆవిడ 'గోల్డు' తీసుకుంటానంది. గిఫ్ట్‌గా ఆవిడకు నన్ను ఎం ఇవ్వమంటారు?

**'గోల్డు' గోల్డుని తీసుకోవటం ఏంటి బంగారం?... విడ్డూరం కాకపోతే! అని బోల్డంత హాచ్చర్యపొండి...! ఆల్రెడీ పోయే ఉంటారు... మీరు చమత్కారి, నాకు తెలుసు!**






✦ ఏ పని చేస్తే అలుపొస్తుంది? ఏ పని చేయకపోతే అలక వస్తుంది?

**ఇష్టం లేని పని చేస్తే అలుపొస్తుంది... మనకి! ఇష్టమయిన పని చేయకపోతే అలకొస్తుంది... అవతలవాళ్ళకి!!**

✦ కొన్ని పుస్తకాలు లైబ్రరికి డొనేట్ చేద్దామని వెడితే, అవి పెట్టుకుందుకు బీరువా డొనేట్ చెయ్యమన్నారు, ఇదెక్కడ న్యాయం మీరే చెప్పండి?

**ఆ కొన్ని పుస్తకాల్లాగే... దాన్ని కూడా ఓసారి చూపిస్తాననో, చదివిస్తాననో చెప్పి(అడిగి) తేవటం కుదర్లేదని చెప్పలేకపోయారా?**






✦ కొన్ని పత్రికలు పేరున్న రచయితల కథలే వేసుకుంటారు. మనలో మన మాట పేరులేని వాళ్ళు ఎవరైనా ఉంటారా చెప్పండి?

**అవునౌను...పేరు 'రాని' వాళ్ళుంటారు గానీ... పేరు 'లేని'వాళ్ళుండరు! మీకు లేదూ పేరు? జెన్నీ అని ఫన్నీగా!!**


✦ భక్తులు గుళ్ళో దేవుణ్ణి చూస్తూ కళ్ళు మూసుకుంటారు. కళ్ళు తెరిస్తే లైన్‌లో ఉన్న అందమైన ఆడవాళ్ళని లైన్లో పెట్టాలనిపిస్తుందని భయమా?

**భయం కాదు... వీక్నెస్ అయి ఉంటుంది! అయినా లైన్లో పడిపోవటానికి... 'వాళ్ళకీ' ఉండాలిగా వీక్నెస్సు!... అధ్వరే డౌట్లన్ని మీకెందుకు వస్తున్నాయి ఇలాంటి దవుట్లన్నీ...?**



✦ క్రాఫ్, బట్టతల, గుండు... వీటిలో ఏం ఉంటే బావుంటుంది? ఏది అదృష్టం?

**చెప్తా సరే... తెల్సుకుని ఇప్పుడు మనం ఏం పీకు(క్కుం)టామనీ?... ఏం పెంచుతామనీ...!**



✦ ఏం తింటే, ఏం తాగితే, అసలు ఏం చేస్తే హాస్య నటుడు అవుతాడు?

**'నటన' తప్ప అన్నీ అడిగారుగా?!... చెప్పినా... అవన్నీ ఇప్పుడింకేం చేస్తారులెండి !**





✦ 'మూడ్' బావుంటే పని సులభమవుతుంది అంటారు పెద్దలు. ఆ 'మూడూ' ఏమిటో తెలియక చస్తున్నా... ప్లీజ్ చెప్పరా?

**ఏ పనో చెప్తే... ఆ మూడూ ఏమిటో చెప్తా!**



✦ టోపీ పెట్టుకోవటం అందానికా? పెట్టడం లాభానికా? మీ అనుభవం ఏమిటి?

**టోపీ 'పెట్టుకుని' తిరిగిన వాళ్ళనీ... 'పెడ్తూ' తిరుగుతున్న వాళ్ళనీ వదిలేసి... 'ఓపెన్'గా, రికామిగా గుండుతో తిరిగే నన్నడుగుతారేం? అనుభవాలు... లాభాలు?!**



✦ ప్రశ్న వేయడం సులువా? సమాధానం చెప్పడం సులువా?

**ఇంత సులువుగా వేసేసి... ఏది సులువు అని అడుగుతారేం?!!**



✦ హాస్య రచయిత, నటుడు, ప్రేక్షకుడు/ పాఠకుడు ఎవరి పని కష్టం?

**చాలామంది ప్రేక్షకులు, పాఠకులు మీకీ పాటికి చెప్పే ఉండాలే...**

**పాపం వాళ్ళ కష్టాలు!**



✦ ఆన్‌లైన్ క్లాసుల్లో ఆఫ్‌గ్లాసు వైన్‌లో ఏది మంచిదంటారు? క్లాసు పీక్కుండా చెప్పండి!

**మీ ప్రశ్న అర్థం కాక పీకుదామనే అనుకున్నా... క్లాసు! కుదరక మానేసా!**


**అసలు అశోకుడు రోడ్లు ఎందుకు వేయించడంటారు?... వడియాలు దొరక్కేమో!!**



✦ మోకాళ్ళు నెప్పులున్నవాడు, లిఫ్ట్ ఎక్కి పైకెళ్ళడం క్షేమమా? మెట్లెక్కి పైకి పోవడం మంచిదా?

**పైకి పోవడం ఖాయమైనపుడు... ఏదైనా ఒకటే!**





✦ హాస్యం ఎప్పుడు ఎక్కడ ఎలా పండుతుంది? అసలు పండించడం ఎలా?

**ఈ డౌటు...కెరీర్ మొదట్లో రావల్సింది... ప్చ్!!!**



✦ సినిమా షూటింగ్, రైఫిల్ షూటింగ్‌లో ఏది కష్టం?

**మొదటిది మీకు తెల్సు... రెండోది నాకు తెలియకపోయినా, ట్రై చేస్తా... రండి మరి! (వచ్చేటపుడు రైఫిల్ కోఠిలో కొని తెచ్చుకోండి)!**




**జరిగిన కథ :** ఒక అడవిలో ఓ చలాకీ కోతి ఉంది. అడవిలోని జంతువులు దాంతో ఆడుకోకుండా, దాన్ని చులకనగా చూస్తాయి. ఒక రామచిలుక కోతిని ఊరడించి, తనకు మంచి రోజులు వస్తాయని జోస్యం చెబుతుంది. తరువాత కోతికి గీత అనే పాప పరిచయమై, వాళ్ళ ఇంట్లో రొట్టెలు చేయడం నేర్చుకుంటానంటుంది.... **తరువాత....**

**కోతి చేతులు కట్టుకుని "రొట్టెలు చేయడం నేర్చుకుందామని నీవద్దకు వచ్చా, పెద్దమ్మా! ఇపుడు నువ్వు నాకు గురువువి, నేను నీకు శిష్యుడిని." చెప్పింది వినయంగా.**

**ఆమె ఫక్కున నవ్వి– "నీ మాటలు హాస్యానంద చినుకులురా! సరే, జాగ్రత్తగా చూస్తూ నేర్చుకో." అని తన పనిలో నిమగ్నమైపోయింది.**

**కొంత సమయం గడిచాక స్టవ్ వెలిగించి, దానిపై పెనం పెట్టి, రొట్టెలు కాల్చ సాగింది. అంతలో ఏదో గుర్తొచ్చి వెనక్కు తిరిగింది.**

**అక్కడ నేలపై కూర్చుని ఉన్న కోతి, తనవైపే ఏకాగ్రతతో చూస్తోంది.**

ఓహ్!... అంజీ! అప్పట్నుంచీ ఇక్కడే ఉన్నావా? సరే, రొట్టెలు చేయడం పూర్తయింది. మరి ఎలా చేయాలో నీకేమైనా అర్థమైందా?" అడిగింది అన్నపూర్ణ.

"చాలా బాగా అర్థమైంది పెద్దమ్మా!..." చెప్పింది కోతి.

"సరే! అక్క దగ్గరకు వెళ్ళు. ఇద్దరికీ రొట్టెలు తీసుకువస్తా!" అంది అన్నపూర్ణ.

కోతి హుషారుగా గీత వద్దకు వెళ్ళి–

"అక్కోయ్!... నాకు రొట్టెలు చేయడం వచ్చేసిందోచ్!" అంటూ గెంతులేసింది.

పుస్తకంలో బొమ్మలు గీసుకుంటున్న గీత చిరుకోపంతో–

"నన్ను వదిలేసి, పెద్దమ్మ దగ్గరకు వెళ్లావుగా! నీతో మాట్లాడను పో!" అంది.

అంతలో అన్నపూర్ణ రెండు పళ్ళాలతో అక్కడికి వచ్చి– "గీతా! అంజి ఎక్కడమ్మా?" అని అడిగింది.

గీత చుట్టూ చూస్తూ–

"అవునూ... తమ్ముడెక్కడ?..." అంది విస్మయంగా.

"నేనిక్కడ!" అన్న మాటలు వినిపించి ఇద్దరూ పైకి చూసారు.

పైన ఫ్యాను రెక్కలపై కూర్చుని ఉన్న అంజిని చూసి నివ్వెరపోయారు.

అన్నపూర్ణ సన్నగా నవ్వుతూ– "నా బంగారు అంజీ! అక్కడ కూర్చున్నావేం?" అని అడిగింది.

"అక్క నాతో మాట్లాడను పొమ్మంది పెద్దమ్మా! అందుకే ఇక్కడ కూర్చున్నా!" చెప్పింది కోతి అలిగినట్టు ముఖం పెట్టి.

గీత పకపకా నవ్వుతూ–

"తమ్ముడుగారూ! నేనేదో సరదాగా అన్నానండీ! దయచేసి అలక మాని కిందకు దిగి రండీ! నాకు తెగ ఆకలేస్తోందండీ!" అంది.

అంతే! కోతి చటుక్కున్న కిందకు దూకి, పెద్దమ్మ ఇచ్చిన పళ్ళెం అందుకుంది.

అందులో ఒక చపాతి, కొంచెం బఠాణి కూర ఉంది.

మనిషికి ఆకలి లేకపోతే... / ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్



కోతి ఆవురావురుమని తింటూ–

"పెద్దమ్మా! నీ రొట్టె కమ్మగా ఉంది! కూర కారంగా వుంది." అని చెప్పింది.

అన్నపూర్ణ నవ్వుతూ– "ఓహో! అంజిబాబు నాకు నూటికి యాభై మార్కులు ఇచ్చేశాడన్న మాట!" అంది.

రొట్టె తినడం పూర్తయ్యాక "ఇక నే వెళతా!" అంటూ లేచింది కోతి.

"సరే, అంజీ! జాగ్రత్తగా వెళ్ళు! నీకెప్పుడు ఏ అవసరమున్నా వచ్చి, నాకు చెప్పు!" అంటూ ఒక రొట్టెను ఇచ్చింది.

"ఇది నాకెందుకు పెద్దమ్మా?" ఆశ్చర్యంగా అడిగింది కోతి.

"ఎందుకేమిట్రా? వెళ్లాక ఆకలేస్తే తినడానికి! నీకు బాగా నచ్చిందన్నావుగా!" అంది అన్నపూర్ణ.

కోతి సంతోషంగా తలూపి–

"సరే, పెద్దమ్మా! నీకు ధన్యవాదాలు. ఓ గీతక్కా...టాటా!" అంటూ కోతి ఇంట్లోంచి బయటకు అడుగులేసింది.

"తమ్ముడూ! నీకు దారి గుర్తుందా? నేను కూడా వెంట రానా?" అడిగింది గీత.

కోతి నవ్వి–"అక్కా! నా గురించి ఆలోచించకు. నీ తమ్ముడు ఎక్కడికైనా దూసుకు పోతాడు." అంటూ ఇంటి బయటికి వచ్చింది.

అక్కడ నుంచి దార్లో కనిపించిన ఇళ్ళ గోడల మీదకు, చెట్ల పైకి చెంగు చెంగున గెంతుతూ క్షణంలో మాయమైపోయింది.

గీత విస్మయంగా చూస్తూ– "అబ్బో!... నా తమ్ముడు అంజి ఎంత మొనగాడో!..." అనుకుంది.

✦ ✦ ✦

సూర్యుడు నడినెత్తి మీదకు వచ్చే సమయానికి కోతి తమ అడవికి చేరుకుంది.

కాస్త అలసటగా అనిపించి, ఒక మామిడి చెట్టు కింద నిలబడింది.

తరువాత చేతిలోని రొట్టెను చూసుకుంది.

అంతే! అలసట ఎగిరిపోయి, హుషారు వచ్చేసి, ఆనందంగా గెంతులు వేయసాగింది.

ఆ సమయంలో ఎక్కడి నించో ఓ పాట వీనులవిందుగా వినిపించసాగింది.

"కేరింతలు ఎందుకో...
తుళ్లింతలు ఎందుకో...
నా నేస్తం కోతికీ...
ఆనందం ఎందుకో!"

ఆ పాటను వింటూ కోతి చటుక్కున తలెత్తి చూసింది.

అక్కడ చెట్టుకొమ్మపై రామచిలుక చిరు



నవ్వుతో తన వంకే చూస్తోంది.

''చిలకమ్మా! నువ్వా?!... సమయానికి వచ్చావు. నీకో శుభవార్త చెప్పాలి. నీ జోస్యం ఫలించి, నాకో మంచి నేస్తం దొరికింది." గడ గడా చెప్పేసింది కోతి.

రామచిలుక సన్నగా నవ్వి– "పక్షినేస్తమా? జంతు నేస్తమా?" అని అడిగింది.

''మనిషి నేస్తం!'' టక్కున చెప్పింది కోతి.

"సంతోషం! అవునూ నీ చేతిలో ఏమిటది? కాయా...పండా?..." ఆసక్తిగా అడిగింది రామచిలుక.

కోతి ఫక్కున నవ్వుతూ–

"కాయ కాదు! పండు కాదు!... ఇది రొట్టె!" అంది.

రామచిలుక ముఖం ఆశ్చర్యంతో చాటంత అయింది.

"రొట్టే?! ఇదేం పేరట్టా?!... ఇంతవరకు ఎక్కడా వినలా. ఇంతకీ ఇదెక్కడ దొరికింది నీకు?" అని అడిగింది.

"అదంతా ఓ పెద్ద కథలే! నీకు మొత్తం చెప్పేస్తా. హాయిగా ఇది తింటూ విను!" అని కోతి రొట్టెలోంచి ఓ ముక్క తుంచి ఇచ్చింది. తరువాత గొంతు సవరించుకుని జరిగినదంతా పూస గుచ్చినట్టు చెప్పేసింది.

"అబ్బో! అబ్బో! ఎంత బాగుందో నీ కథ" అంటూ రామచిలుక కోతిని తెగ మెచ్చుకుంది.

కోతి మురిసిపోతూ– "ఇంతకీ రొట్టె రుచి ఎలా ఉంది?" అని అడిగింది.

"రుచి చప్పగా వుంది!... తీపిగా ఉంటే బాగుండేది." అంటూ సూటిగా తన అభిప్రాయం చెప్పేసింది రామచిలుక.

కోతి డీలా పడిపోయి– "ఈ రొట్టె రుచే అంత! తీపిగా మార్చలేం!" అంది.

''నేను మార్చగలను!'' చెప్పింది రామచిలుక.

"ఎలా?" నమ్మలేనట్టు చూస్తూ అడిగింది కోతి.

రామచిలుక ముఖం గంభీరంగా మారి పోయింది.

"చెప్పను...చేసి చూపిస్తా!... నీ చేతులు ముందుకు చాపి, కళ్ళు మూసుకో!" అంది.

కోతి అలాగే చేసింది.

ఒక నిముషం గడిచింది.

"ఇక కళ్ళు తెరిచి, రొట్టె రుచి చూడు..." చెప్పింది రామచిలుక.

కోతి ఆత్రంగా రొట్టెముక్కను నోట్లో వేసుకుంది.

ఆశ్చర్యం! అద్భుతం! రొట్టె తీపిగా వుంది!!

కోతి ముఖం వెలిగిపోయింది.

"చిలకమ్మా! నువ్వెంత గొప్పదానివో! నీకు మంత్రాలు తెలుసా?" అని అడిగింది.

"నాకు మంత్రాలు తెలియవు... తంత్రాలు తెలియవు!" స్పష్టంగా చెప్పింది రామచిలుక.

"మరి చప్పటి రొట్టెను తియ్యటి రొట్టెగా ఎలా మార్చేసావు?" సూటిగా అడిగేసింది కోతి.


రామచిలుక నవ్వి–"అది ఓ చిట్కా!" అంది.

"ఆ చిట్కా పేరు?" ఎంతో ఆసక్తిగా అడిగింది కోతి.

"తేలు నెట్టెరా" అని ఉచ్ఛరించింది రామ చిలుక

కోతి వింతగా చూస్తూ "ఎంత తమాషాగా







పిల్లలూ... ఈ కింది వాక్యంలోని తారుమారైనా పదాలను సరి చేస్తే, రెండు వాక్యాలు వస్తాయి... ఒకటి జనరల్ నాలెడ్జికి సంబంధించిన వాక్యం, రెండవది సూక్తి! ఇక మీ మెదడుకి పదును పెట్టి, ఆ రెండు వాక్యాలను కనిపెట్టండి!

**క్లూ:** 1వ వాక్యం **5** పదాలు ✦ 2వ వాక్యం **7** పదాలు

ప్రపంచంలో | అతి | జీవితాన్ని | వృథా

నది | కాలాన్ని | చేయటమే | పొడవైన | వృథా

మిస్సిసిపి | చేయడం | అంటే

1. ప్రపంచంలో అతి పొడవైన నది మిస్సిసిపి
2. జీవితాన్ని వృథా చేయడం అంటే కాలాన్ని వృథా చేయటమే

ఉందో ఈ పేరు! ఇంతకీ ఈ చిట్కాని ఎలా ప్రయోగించాలి?" అని అడిగింది.

"అబ్బా! ఇప్పుడే చెప్పేస్తానేంటి? సమయం వచ్చినప్పుడే చెబుతా!!" అంది రామచిలుక తాపీగా.

"సమయం అంటే ఎప్పుడు?" ఆతృతగా అడిగింది కోతి.

రామచిలుక సన్నగా నవ్వి–

"ఈ అడవిలోని జంతువులు నిన్ను చులకనగా చూస్తాయని చెప్పావు కదా! అవి మారి పోయి, నిన్ను గౌరవించాలి. నీతో స్నేహం చేయాలి. నీతో ఆడుకోవాలి... ఇవన్నీ జరగాలంటే... నువ్వు వాటికి విందు ఇవ్వాలి. ఆ సమయం వచ్చినప్పుడు చెబుతా నా చిట్కా!" అంది

"విందు ఇవ్వాలా?... ఏం విందు?..." ఆశ్చర్యంగా అడిగింది కోతి.

"విచిత్ర విందు!" చెప్పింది రామచిలుక.

"విచిత్ర విందా? అదెలా ఇవ్వడం?" అడిగింది కోతి బుర్ర గోక్కుంటూ.

రామచిలుక మృదువుగా నవ్వి, విషయం కోతి చెవిలో చెప్పింది.

✦ ✦ ✦



**బాలల కోసం అనేక పుస్తకాలు రచించిన రచయిత, ఇప్పుడు హాస్యానందంలో విచిత్ర విందు ధారావాహిక రాస్తున్న *శ్రీ పుట్టగుంట సురేష్ కుమార్, ది. 21. 8. 2021న కన్నుమూసారు.***

హాస్యానందంలో ఇంతకుముందు 'నవ్వుతూ ఇంగ్లీషు నేర్చుకుందాం' అనే శీర్షిక నిర్వహించారు. ఆయన మరణం బాలల సాహిత్య లోకానికి తీరని లోటు. ఆయన మృతికి హాస్యానందం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తోంది. **–ఎడిటర్**

రామచిలుక చెప్పినట్లు కోతి విందు ఏర్పాటు చేసింది. తను నేర్చుకొచ్చిన రొట్టెలు చేసి, అందరికీ వడ్డించింది.

లేడి దాన్ని తింటూ "ఆహా...తీపి రొట్టె! ఈ తీపిరొట్టె రుచి ముందు ఏ తీపి పదార్థమూ సాటి రాదు!" అంది ఎంతో తన్మయంగా.

అంతలో "ఓ అందాల లేడీ! నీ నోట అందమైన నిజం... ఇంకా బాగుంది. నిజంగా ఈ పదార్థం చాలా బాగుంది.'' అంది మామిడిచెట్టు కొమ్మపై కూర్చుని ఉన్న కాకి.

అలాగే ఏనుగు కూడా లొట్టలు వేసు కుంటూ రొట్టెలు తిన్నది.

అందరూ బాగుందంటే...బాగుందని ఆవు రావురంటు రొట్టెల్ని ఆరగించారు.

ఇంత మంచి విందు ఇచ్చినందుకు నీతో మేమంతా ఇక నుండి స్నేహం చేస్తామంటూ ఒట్టు వేయించుకున్నారు రొట్టెలు తిన్న జంతువులు.


**పిల్లలూ!... సురేష్ మామయ్య మీకోసం**

**'బాలల కథల పుస్తకాలు' మరియు 'స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు' రచించారు.**




**ఈ పుస్తకాలు మీకు www.amazon.in లో, www. flipkart.com లో & ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోని ప్రముఖ బుక్ షాప్‌లలో కూడా లభిస్తాయి.**

**ప్రచురణ: నవరత్న బుక్‌హౌస్, రహిమన్ స్ట్రీట్, అరండల్ పేట, విజయవాడ-2. ఫోన్: 0866-2432813, 9848082432**



# పరమానందం పదవీ విరమణ

–పి.వి.రామశర్మ,
9490244344


**పరమానందం పదవీవిరమణ సభ కోవిడ్ భయంవల్ల, క్లుప్తంగా జరపడానికి నిశ్చయించారు. ఆయనగారు రాష్ట్రప్రభుత్వంలో ఓ అధికారి హోదాలో ఆ రోజే రిటైర్ అవుతున్నాడు. ఆ సభకి పరమానందం, భార్య సుమతి మాత్రమే హాజ రయ్యారు. పైవూళ్ళో ఉంటున్న కొడుకు, కూతుర్ల కుటుంబాలు కోవిడ్ భయం వల్ల, వాళ్ళు ఇంకా వాక్సినేషన్ వేసుకోకపోవడంవల్ల ప్రయాణాలు చేసి రావడానికి భయపడ్డారు. పోనీ లోకల్‌గా ఉన్న తన బంధుమిత్రులని కొందర్నైనా పిలుద్దామను కున్నాడు గానీ, కోవిడ్ భయంవల్ల, వాళ్ళ బాస్ ఎక్కువమంది హాజరవడానికి ఒప్పుకోలేదు.**

"అసలు ఈపాటి ఫంక్షన్ చేయడమే గొప్ప. అంతగా కావలిస్తే, నీ స్వంతఖర్చుతో, నీ స్వంత రిస్క్‌తో ఏ హోటల్లోనో మీ వాళ్ళకి వేరేగా ఓ పార్టీ ఇచ్చుకో కానీ... ఈ ఆఫీస్ ఫంక్షన్లో మాత్రం కుదరద"నేయడంతో నిరాశ పడ్డాడు పరమానందం.


ఈ రిటైర్మెంట్ పార్టీ ఏదో ఆఫీస్ ఖర్చుతో లాగించేద్దాం అనుకుంటే ఇలా ఈయన అడ్డం పడ్డాడేంటి చెప్మా అనుకుని...సర్లే! మళ్ళీ స్వంత పార్టీ ఎందుకు అదో పాతిక, ముప్ఫై వేలు దండగ అని మనసులో అనుకుని, తన బాస్‌కి సరే అన్నట్టు తొండలా బుర్రూపాడు.

అన్ని పదవీ విరమణసభల్లాగే ముందుగా ఆహ్వాన పలుకుల్లో పరమానందం సెక్షన్ హెడ్ సదాశివరావు మాట్లాడుతూ... వేదికమీదకి పిలవాల్సిన పెద్దల్ని పిలిచాక–

"మనం ఎంతోకాలంగా ఎప్పుడా, ఎప్పుడా అని పరమానందంతో ఎదురుచూస్తున్న శుభ తరుణం, మన ఆఫీసర్ పరమానందం గారి పదవీవిరమణ రోజు వచ్చేసింది. మరి, పరమా నందంగారిని వారి సతీమణితో సహా, వేదిక నలంకరించవలసినదిగా ఆహ్వానిస్తున్నాను. వారిని పుష్పగుచ్ఛంతో స్వాగతం పలకడానికి మన పెద్ద బాస్ పెంచలయ్య గారిని సవినయం గా కోరుతూ, అలాగే పరమా నందంగారి సతీమణి సుమతి గారిని పుష్పగుచ్ఛంతో



మనిషికి ఆకలి లేకపోతే... ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్




స్వాగతించవలసినదిగా మన స్టెనో స్టెల్లా మేడమ్ గారిని కోరుతున్నాను" అని పలికాడు.

ఆయన మాటలువింటూనే ఆహూతులు చప్పట్లతో అక్కడి దోమల్ని తోలేశారు... కొన్నిటిని చంపేశారు. ఎప్పుడో పండగలకితప్ప వేసుకొని సఫారీడ్రస్సులో ఉక్కిపోతూ పరమానందం, గరగరలాడుతున్న పట్టుచీరతో, ధగధగలాడుతున్న నెక్లెస్, ఇతర ఆభరణాలతో హుందాగా నడుస్తూ సుమతి వేదిక మీదికి చేరారు. వయ్యారంగా నడుస్తూ వచ్చి తనకి పుష్పగుచ్ఛం ఇచ్చిన స్టెల్లాని, ఆవిడనే మైమరచి చూస్తున్న భర్తని అటోకంట... ఇటోకంట చూసింది సుమతి.

✦ ✦ ✦


ఆ తర్వాత కార్యక్రమం ప్రారంభిస్తూ పెద్ద బాస్ పెంచలయ్య మాట్లాడుతూ–

"మన పరమానందంగారు తన సర్వీస్ అంతా చాలా సౌకర్యంగా ఇంచుమించు ఒకే ఊర్లో హాయిగా గడిపేశారు... ఎవరికోగానీ ఇలాంటి అదృష్టం రాదు. నిజానికి ఇదే ఊర్లో ఉండిపోవడానికి ఆయన కొన్ని ప్రమోషన్లు కూడా వదిలేశారు. అయినా ఆయన సీనియారిటీ బట్టి వచ్చిన ప్రమోషన్ వల్ల ఈ రోజు ఆఫీసర్ హోదాలో రిటైరవడం సంతోషం. ఇక ఆయన తను డ్యూటీలో ఉన్నంతసేపు ఆడుతూ పాడుతూ అన్నట్టు, ఏ టెన్షన్ లేకుండా గడిపేశారు. నిజానికి నేను ఎప్పుడూ డ్యూటీలో ఉన్నంతసేపూ హెడ్ ఆఫీసు నుండి ఏం ఆర్డర్లు వస్తాయో... వాటికి తగిన సమాధానంఎలా ఇవ్వాలో... డాటా ఎలా గేదర్ చేయాలో అనే టెన్షన్తో గడిపేవాడిని... పైనుండి నాకొచ్చిన ఆర్డర్స్ పరమానందం గారికిస్తే ఆయన మాత్రం ఏం టెన్షన్ పడేవాడు కాదు. ఆయనేం చేసేవాడో తెలీదుగాని, అనుకున్నటైంకి రిప్లై డ్రాఫ్ట్ తయారుచేసి పట్టుకొచ్చేసేవాడు... అలాంటి మన పరమానందం ఈ రోజు రిటైర్ అవడం నాకు పరమ దుఃఖమే అని చెప్తూ.. ముక్తాయింపుగా రొటీన్ డైలాగుల్తో పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియచేసారు.

ఆ తర్వాత, పరమానందం కింద పనిచేసే స్టాఫ్ మాట్లాడారు.

ముందుగా సెక్షన్ హెడ్ సదాశివరావు మాట్లాడుతూ– "పరమానందంగారి దగ్గర పని చేయడం ఓ గొప్ప అనుభవం. వ్యక్తిగా ఆఫీస్ టైమ్ కాని సమయాల్లో, లంచ్ టైములో సరదాగా జోకులేస్తూ, చాలా స్నేహశీలిగా స్టాఫ్ కుటుంబ విషయాలు అడిగి తెలుసుకుంటూ చనువుగాఉన్నా, టైమ్కి పని అవడం అనే విషయంలో చాలా స్ట్రిక్ట్గా ఉండేవారు... తమ్ముడు తమ్ముడే పేకాట పేకాటే అన్నట్టుగా పని అనుకున్నసమయానికి అవకపోతే ఆయనలోని అంత పరమానందం పోయి పరమ కోపిష్టిగా ఉండేవారు. ఇందాక లంచ్ టైమ్లో జోకులేసినాయన ఈయనేనా అన్నట్టుండేవారు. మరి అలాంటి పరమకోపిష్టి, పరమ స్నేహశీలి అయిన పరమానందం గారు ఈ రోజు రిటైర్ అవడం మాకు దుఃఖం లాంటి సంతోషం. ఆయన పదవీ విరమణ జీవితం చాలా ప్రశాంతంగా, ఇంకెవరిమీదా కోపగించుకునే అవసరం, అవకాశంలేకుండా హాయిగా సాగాలనికోరుతూ సెలవుతీసుకుంటున్నాను" అని ముగించాడు.


మనిషికి ఆకలి లేకపోతే... ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్




ఆ తర్వాత సీనియర్ క్లర్క్ సుందరరావు మాట్లాడుతూ– "పరమానందం గారి దగ్గర పనిచేయడం ఓ గొప్ప అనుభూతి. నా వరకు నేను, నేనే కాదు, నా జూనియర్ కొలీగ్స్ కూడా, ఈ ఆఫీస్ నుండి వేరే చోటకి వెళ్ళినా, ఎలాంటిపని మాకప్పచెప్పినా ధైర్యంగా, సులువుగా చేయగలిగేశక్తి మాకు పరమానందం గారి శిష్యరికంలో అబ్బింది. చేసేపనిలో

## ఏడు వారాల నవ్వులు

(ARUN)




ఏవన్నా సందేహాలుంటే అవి మా సెక్షన్ హెడ్ సదాశివరావుగారుకూడా తీర్చలేకపోతే, ఇద్దరం ఆయన దగ్గరకెళ్ళేవాళ్ళం. ఆయన మా డ్రాఫ్ట్ ఓసారి ఎగాదిగా చూసి, "ఓకే. ఇప్పుడు నేను నీ డౌట్ క్లియర్ చేసేశాననుకో, నీకు అది నేను ఎలా తీర్చేనా అన్నది తెలీదు... ఇకపై కూడా, ఇలాంటి ఏ డౌట్లొచ్చినా, మీరు రిలాక్స్ అయిపోయే ప్రమాదం ఉంది తప్ప, అది ఎలా సాల్వ్ చేసుకోవాలి అన్నది ఎప్పటికీ తెలీదు. అందుచేత మీరే దాన్ని మళ్ళీ మళ్ళీ చదివి... పాత రిఫరెన్సులేమన్నా ఉంటే చూసి దాన్ని సాల్వ్ చేయడం నేర్చుకుంటే మీకే మంచిది. భవిష్యత్తులో బాగారాణిస్తారు." అని చెప్పి మా సందేహ నివృత్తి మేమే చేసుకునేలా చేసేవారు తప్ప, తను మాత్రం చేసేవారుకాదు. దాంతో రాన్రానూ ప్రతీ పనీ మేమే జాగ్రత్తగా చూసు కుంటూ, చేసుకుంటూ మా పనిలో బాగా రాటు తేలాం. అలా మేం వర్క్‌లో చాలా పర్ఫెక్ట్ అయిపోయాం... ఏమాట కామాటే చెప్పు కోవాలి. ఆయనలా రంకెలేసినా, మా రిపోర్ట్స్ ఎప్పుడూ చాలా బాగా వ్రాసేవారు. అలాంటి మా పరమానందం గారు ఈరోజు రిటైర్ అవడం సంతోషం. వారికి, వారి కుటుంబానికి ఆ భగవంతుడు......" అంటూ అందరి లాగానే శుభాకాంక్షల్తో ముగించాడు.

✦✦✦

ఆ తర్వాత స్టెనో స్టెల్లా మాట్లాడుతూ, "నేను సార్ దగ్గర పనిచేసాన్నమాటే గానీ... నాకు ఎప్పుడూ టెన్షన్ లేదు. ఆయన నాకు డిక్టేషన్ ఎప్పుడూ ఇచ్చేవారు కాదు. 'ఎందుకమ్మాయ్! నేనే రిప్లై డిక్టేట్ చేసేస్తే, మన సెక్షన్‌లో స్టాఫ్‌కి ఏం వర్క్ వస్తుంది?... దేనికి ఎలాంటి రిప్లై ఇవ్వాలో ఎలా తెలుస్తుంది?... అందుకని వాళ్ళనే డ్రాఫ్ట్ తయారుచేసుకు రానీ, దాన్ని నువ్వు టైప్ చేద్దూ గానీ...' అని అనేవారు. ఇప్పుడు ఈ సార్ రిటైర్ అయిపోతున్నారు. ఇక కొత్తగా వచ్చే బాస్ ఎవరో గానీ, నాకు మళ్ళీ పనిపడినట్లే!" అని తనకు ఇన్నాళ్ళూ కూర్చోపెట్టి జీతమిచ్చేలా చేసిన పరమా నందంకి కృతజ్ఞత తెలుపుకుంది... పరమా నందం ధర్మమాని చాలయేళ్ళుగా మర్చి పోయిన షార్ట్ హ్యాండ్ రైటింగ్ మళ్ళీ ప్రాక్టీస్ చేయాలని మనసులో అనుకుంటూ.

పరమానందం ఆప్తమిత్రుడు, కొలీగ్ కోదండరావు మాట్లాడుతూ– "మా వాడు నిజంగా అదృష్టవంతుడు. అతను ఏ సెక్షన్‌లో పనిచేసినా అతని పైవాళ్ళకి, కిందివాళ్ళకి టెన్షన్ ఉండేది గానీ, ఈయన ఎప్పుడు టెన్షన్ పడిన దాఖలాలు లేవు... మా వాడికి శుభా కాంక్షలు. అతని భవిష్యత్ జీవితం కూడా ఇలాగే సంతోషంగా సాగాలని ఆశిస్తున్నాను." అన్నాడు.

✦✦✦

**మనిషికి ఆకలి లేకపోతే...** — **ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్**



సహజంగా, రిటైర్ అయే వ్యక్తి ఎలాంటి వాడయినా, రిటైర్మెంట్ రోజు అందరూ అతన్ని పొగడ్తలతోనే ముంచెత్తుతారు తప్ప, విమర్శలు చేయరు. అలానే పరమానందం రిటైర్మెంట్ సభ కూడా సాగింది. ఇంకా ఒకరిద్దరు కూడా మాట్లాడాకా, పరమానందం దంపతులకు సన్మానం చేసి, రిటైర్మెంట్ బెనిఫిట్ పేపర్లు, ఓ చెక్కు, ఓ చెక్కముక్క(మొమెంటో) ఇస్తూ, ఓ గుడ్డముక్క(శాలువా) కప్పి వాటితో పాటు ఓ అరడజను మాస్కులు, రెండు సానిటైజరు బాటిళ్లూ ఇస్తూ, సన్మానం అయిందని పించారు.


చివర్లో పరమానందంకూడా తనస్పందన తెలియచేసాడు.

“అందరూ అన్నట్టు, తను ఎప్పుడూ టెన్షన్ లెస్‌గానే పనిచేయడం వల్ల ఈ రోజుకీ బిపి, సుగర్ లాంటివేవీ లేకుండా ఆరోగ్యంగా ఉన్నానని, అందరూ అలానే టెన్షన్ ఫ్రీగా ఉంటే ఆరోగ్యాలు బాగుంటాయని” ఓ సలహా ఇచ్చి, తనకు చేసిన సన్మానానికి కృతజ్ఞతలు తెలియచేసాడు.

చివర్లో మర్యాదపూర్వకంగా అతన్ని, అతని శ్రీమతిని ఆఫీస్ కార్లో ఇంటికి పంపారు.

“ఎలా ఉంది నా రిటైర్మెంట్ ఫంక్షన్? మా బాసు, మాస్టాఫ్ నన్నెలా పొగిడారో చూశావా? అదీ మనగొప్పతనం!” అన్నాడు పరమానందం సుమతి భుజమ్మీద చెయ్యేసి.

“ఉష్! కార్లో ఏంటీ సరసం?” అని అతని




చెయ్యి సున్నితంగా తొలగిస్తూ, ఇంటికెళ్ళేక మాట్లాడుకుందాం అంది.

ఇంటికెళ్లేదారిలో కారుకి పెట్రోల్ కొట్టించాడు డ్రైవరు. అప్పుడు చూశాడు పరమానందం బంక్ లో పెట్రోల్ రేట్. లీటర్ దాదాపు నూటఏడు రూపాయలుంది. అది చూడగానే అతని గుండె గుభేల్ మంది.

వామ్మో! ఇన్నాళ్లూ ఈ ఆఫీస్ కారు ఆఫీసు పనికీ, స్వంతపనులకీ వాడుకోవడంవల్ల పెట్రోల్ రేట్ ఎంతన్నది తెలీలేదు గానీ, ఇక రేపట్నుండీ ఇంతరేటూపెట్టి నా కారుకీ, బైక్‌కి పెట్రోల్ కొట్టించుకోవాలా నాయనోయ్! అని మూలిగాడు.

✦✦✦

ఇల్లు చేరాక కొడుక్కి, కూతురుకి ఫోన్లుచేసి మీరు మిస్ అయ్యారు గానీ, ఫంక్షన్ చాలా బాగా జరిగిందర్రా! మా స్టాఫ్ అంతా నన్ను ఒకటే పొగడ్తలు! అంటూ చెప్పాడు పరమానందంగా.

అలాగా! కంగ్రాట్స్ డాడ్! కాస్త ఈ కరోనా భయం తగ్గాక మేం వచ్చినప్పుడు ఆ ముచ్చట్లు చెబ్దురు గానీ అన్నారు వాళ్ళు.

“అంత సీన్ ఏం లేదుగానీ... అసలు సీన్ మీరొచ్చాక నే చెప్తాలేండిరా!” అని వాళ్ళకి రిప్లై ఇచ్చింది సుమతి, భర్త చేతిలో సెల్ ఫోన్ లాక్కుంటూ.

“ఏంటే! అసలు సీన్? ఏమిటి నీ ఉద్దేశ్యం? వాళ్ళు ఉట్టిపుణ్యానికి భట్రాజు పొగడ్తలు పొగిడారంటావా? అలా చెయ్యడానికి వాళ్లకేం అవసరం? పైగా ఇప్పుడు నేను రిటైర్ అయిపోయానుగా. నా అవసరం కూడా వాళ్ళకి లేదు.” అన్నాడు ఉక్రోషంగా.

“ఇలా కూర్చోండి. అసలు సీన్ ఏమిటంటే.. మీరు ఇంట్లోనే కాదు, ఆఫీసులోకూడా ఏ పనీ చెయ్యని, చెయ్యలేని, చేతకాని సుఖ పురుషుడన్నమాట. మీ ఆయనకేమ్మా!... ఇంట్లో, ఆఫీసులో కూడా సుఖపురుషుడు! అని మనింటికొచ్చినప్పుడల్లా మీ ఫ్రెండ్ కోదండరావు అంటూంటే మిమ్మల్ని, నన్నూ ఆటపట్టిస్తున్నాడని అనుకున్నా గానీ, నిజమనుకోలేదు సుమండీ. ఇంట్లో ఇక్కడ పుల్ల అక్కడ పెట్టకుండా ఎలా గడిపేసేవారో... ఆఫీసులో




కూడా అలానే గడిపేసేవారని ఇప్పుడు మీ వాళ్లందరి మాటల వల్ల నాకర్థమైంది.

మీ గురించి వాళ్ళన్నమాటల్లో శ్లేష, స్తుతి నింద మీకర్థం కాలేదేమో గానీ, నాకు, అక్కడి కొచ్చిన మిగతావారికి బాగానే అర్థమైంది. ముఖ్యంగా మీ క్లర్క్ సుందరరావుగారను కుంటాను... ఆయన చెప్పినదాన్ని బట్టి మీకు పైనుండి వచ్చిన పేపర్లని ఎలా డీల్ చేయాలో, ఏం రిప్లై ఇవ్వాలో తెలీదు. అందుకే వాటిని తెలివిగా మీ కిందివాళ్ళ మీదకి తోసేసి, ఆఫీసరు హుకుం జారీతో వాళ్ళని బెదరగొట్టేసే వారు.

ఒకవేళ మీ కింది స్టాఫ్‌కి దాంట్లో ఏ సందేహాలొచ్చినా అవెలా తీర్చాలో కూడా మీకు తెలీదు. అందుకే తెలివిగా, ప్రతీదీ నేను చెప్పేస్తే నీకెలా తెలుస్తుంది. అందుకని నేను చెప్పను. నువ్వే తెలుసుకో అని తిరిగి వాళ్ళనే ఇరికించేసే వారు.

ఇక, వాళ్ళు తయారుచేసుకొచ్చింది సరిగా ఉందా లేదా అన్నది కూడా మీకు చూడ్డం చేతకాదు. అందుకే దాన్ని అలానే పైకి పంపేసే వారు. అందులో ఏం కొర్రీలున్నా, మళ్ళీ తెలివిగా కిందవాళ్ళని పిల్చి ఛీవాట్లేసే వారు. అలా మీ మాటలగారడీతో మీ చేతకాని తనాన్ని బాగానే కప్పిపుచ్చుకున్నారు.

మీ స్టెనో కూడా మీ గురించి బాగానే చెప్పింది. అసలు మీకు దేనికైనా ఏం డిక్టేషన్ ఇవ్వాలో తెలిస్తే కదా... ఆ పిల్లకి పని చెప్ప




డానికి. మొత్తానికి అందరూ మీ రిటైర్మెంట్ వల్ల హాపీగా ఉన్నట్టున్నారు. హవ్వ!! ఎవరైనా రిటైర్మెంట్ ఫంక్షన్‌లో "ఎప్పుడా ఎప్పుడా అని ఎదురుచూస్తున్న రిటైర్మెంట్ శుభతరుణం రానే వచ్చేసింది అనంటార్టండీ!" మీ వాళ్లు అలా అని, గొప్ప సెటైర్ వేశారు. అదీ మీరు గమనించనే లేదు." అని సుదీర్ఘంగా క్లాస్ పీకింది సుమతి.

మళ్ళీ అంతలోనే ఏదో గుర్తొచ్చినట్టు...

"అవునూ! మీ బాస్ అన్నారూ... మీరు ప్రమోషన్లు కూడా వద్దనుకుని ఈ ఊర్లోనే ఉండిపోయార్ట కదా. ఓహో! పైవూర్లు వెళ్తే మీ బండారం బయటపడిపోతుందనా!? అక్కడ ఇలాంటి పెత్తనాలు చెల్లవనా?... అందుకని నిక్షేపంలాంటి ప్రమోషన్లు వదులుకుంటారటండీ? ఏదో మా అదృష్టం బాగుండి తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్టు... నక్కముదిరి వరడ అయినట్టు మీరు ఏదోలాగా, సీనియారిటీ మీద ఆఫీసరనిపించుకు రిటైర్ అయ్యారు. మీ బాస్ ఆముక్క కూడా బయటపెట్టేశాడు. లేకపోతే ఇంచక్కా మీరు ఏ చీఫ్ గానో రిటైర్ అయ్యుండేవారు, ఇలా చీప్ గా కాకుండా..." అంది, ముక్కు చీదినంతపనిచేసి.


'వార్నీ! ఇదసలు విషయం పసిగట్టేసిందే! పోన్లే! ఇప్పుడేమైందని. ఎలానూ రిటైర్ అయిపోయా కదా... ఎవరేమనుకుంటేనాకేం!' అనుకుని... పైకి మేకపోతుగాంభీర్యంతో–

"నువ్వు మరీనీ... ఏదేదో ఊహించేసుకుంటున్నావు. ఎలాగైతేనేం! సేఫ్‌గా రిటైర్ అయ్యానా లేదా!? కర్రపెత్తనం కూడా ఓ ఆర్టే నోయ్!" అన్నాడు నవ్వుతూ.


"అవున్లెండి! సేఫ్‌గా రిటైర్ అయ్యారుగా. అయితే, ఇక ఇంట్లో కర్రపెత్తనం నాది. క్రియ మీది." అంది నవ్వుతూ.


ఇంతలో తన సెల్ ఫోన్ మ్రోగడంతో, అది ఆన్సర్ చేస్తూ–


"వామ్మో!... ఇన్నాళ్లూ ఆఫీసులో హాయిగా గడిపేసా. ఇంట్లో ఉండేది పెళ్ళాం! క్రింద పనిచేసే స్టాఫ్ కాదు. నేనేమంటే దానికి ఎస్సార్ అనడానికి! ఇక ఇంట్లో రోజులెలా గడుస్తాయో! ఏమో?" అనుకుంటూ బయట వరండాలోకి నడిచాడు పరమానందం.





# మనిషికి ఆకలి లేకపోతే...






# మాటల్లేవ్! నవ్వులే!!


మన కార్టూనిస్టులు క్యాప్షన్‌లెస్ కార్టూన్లలో కూడా సిద్ధహస్తులు కావాలనే ఉద్దేశంతో ప్రతినెలా 3 క్యాప్షన్‌లెస్ కార్టూన్లకు 200 రూపాయలు చొప్పున బహుమతులు! ఇది పోటీ కాదు! ప్రోత్సాహకం మాత్రమే!!



శ్రీ తోట జగన్నాథరావు, సరోజినీ స్మారకంగా, కార్టూనిస్టు శ్రీ టి.ఆర్.బాబు ఈ బహుమతులు ఇస్తున్నారు.

నిర్వహణ: **నాగిశెట్టి**

**బహుమతి పొందిన కార్టూన్**



**బహుమతి పొందిన కార్టూన్**




**బహుమతి పొందిన కార్టూన్**





ఈ రెండు కార్టూన్లకు శ్రీ నాగిశెట్టిగారు 200 రూపాయలు చొప్పున బహుమతి ఇస్తున్నారు.

























మీ కార్టూన్లు ఈ మెయిల్‌కి ప్రతినెలా 15వ తేదీలోగా పంపండి quitefun.hasyanandam@gmail.com




**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది.

ప్రస్తుతం...

"ఈ రోజుల్లో కుక్క కూడా బిజీగా ఉంటుంది లే..." అన్నాడు రాఘవరావు నవ్వుతూ.

చందు, రామం మొహామొహాలు చూసుకున్నారు.

అది జోకో... సెటైరో అర్ధం కాక! సుబ్బు ఏడవలేక నవ్వాడు.

"మాకు తెలిసిన వాళ్ల అబ్బాయి!" అని మాత్రం అంది ఇందు, చందుతో.

"ఓ!" అన్నాడు చందు.

"మిమ్మల్ని ఎక్కడో చూసినట్లు ఉంది." అన్నాడు రామం, సుబ్బు వంక చూస్తూ.

సుబ్బు భయంభయంగా, ఇబ్బందిగా కదులుతూ... చిరునవ్వు నవ్వాడు.

"ఎక్కడ చూసానబ్బా!" అని రామం ఆలోచిస్తున్నాడు.

సుబ్బుకు రామాన్ని చూస్తుంటే, గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లుగా ఉంది.

సుబ్బు సెల్‌ఫోన్ మోగడంతో, ఫోన్ లిఫ్ట్ చేసి, లాన్‌లోకి వెళ్ళాడు.

ఓసే ఫోన్ చేసాడు.

"ఒరేయ్ పంది వెధవ, ఎక్కడ చచ్చావు రా నువ్వు?" అని గుసగుసలాడు తున్నట్లుగా తిట్టాడు సుబ్బు.

"వినపడలేదు. కాస్త గట్టిగా మాట్లాడు!" అన్నాడు ఓసే.

సుబ్బుకు, ఓసేను మనసార బూతులు తిట్టాలని ఉంది, కానీ ఇక్కడ నిలబడి తిట్టలేడు. చిరునవ్వు నవ్వుతూనే మాట్లాడుతున్నట్లు నటిస్తూ..."ఫోన్ ఎందుకు లిఫ్ట్ చేయడం లేదు సర్? చాలా సార్లు చేసాను!" అన్నాడు.

"నీ తిట్లు భరించలేక! ఇప్పుడు, వీసాచారి వచ్చి... నీకు ఫోన్ చేయమంటే చేస్తున్నాను. ఆ అమ్మాయి ఫోటో మారిపోయింది. అందు వల్ల కిడ్నాప్ సాధ్యం కాలేదు... నువ్వు నన్ను తిట్టినా ఇదే నిజం. పైగా నేను నా మనుష లకు...ఇద్దరికీ డబ్బులిచ్చుకోవాలి. నాకూ నష్టమే." అన్నాడు ఓసే.

"బోడి నష్టం! నీ నిర్లక్ష్యానికి అది ఫలితం. నాకు బోలెడు నష్టం వచ్చింది. దాన్ని ఎవరు భరిస్తారు?"

"ఐతే నా మీద కేసు వేసుకో!" అన్నాడు ఓసే నవ్వుతూ.

సుబ్బుకు, ఓసేను ఫుట్‌బాల్‌లా తన్నాలని అనిపించింది.

"ఇప్పుడేం చేయమంటావ్?"అన్నాడు ఓసే.

"అసలు ఏం చేసి చచ్చావని?"

"ఆ అమ్మాయిలను ఏం చేయమంటావ్?"

"నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో... వాళ్ల గురించి నన్ను ఎందుకు అడుగుతున్నావ్?"

"మరి డబ్బులెవరిస్తారు?" అన్నాడు ఓసే.


"ఏం డబ్బులు? నాకేం సంబంధం?" చిరాగ్గా అన్నాడు సుబ్బు.

"ఐతే ఇవ్వవా?"

"ఇవ్వను!"

ఓసే ఫోన్ కట్ అయ్యింది.






సుబ్బు వెనక్కి తిరిగి చూసేసరికి, వెనక రామం నిలబడి ఉన్నాడు.

సుబ్బు, భయంభయంగా గుటక మింగాడు.

సుబ్బు, రామం వంక ఏమిటన్నట్లు... చూసాడు.

"మీరు నన్ను గుర్తుపట్టారా?" రామం అడిగాడు.

"లేదే."అన్నాడు సుబ్బు నటిస్తూ.

"మూడేళ్లు అయ్యింది కదా? బహుశా మర్చిపోయారేమో!" అన్నాడు రామం.

"అర్థం కాలేదు!" అన్నాడు సుబ్బు.

"ఇందాకే అరటితొక్క పారేస్తుంటే, మిమ్మల్ని ఎక్కడ చూసానో గుర్తొచ్చింది. మూడేళ్ల క్రితం నేనూ, నా భార్య కరీబియన్ దీవులకు వెళ్ళినపుడు అక్కడికి మీరు మీ భార్యతో వచ్చినట్లు గుర్తు, మీరేగా, అక్కడ అరటి పళ్ళు తెగ తిన్నారు?" అన్నాడు రామం.

సుబ్బు పరిస్థితి, దోమకు మలేరియా వస్తే ఎలా ఉంటుందో... అలా ఉంది. సమాధానం వెంటనే చెప్పలేకపోయాడు.

"మీరేగా! అన్నట్లు... మీ మిసెస్ ఎలా ఉన్నారు? భలే అనోన్యమైన జంట మీరు!" అన్నాడు రామం.

"సారీ! మీరు ఎవరిని చూసి ఎవరు అనుకుంటున్నారో?" అన్నాడు సుబ్బు.


"మీ పేరు ప్రభాకర్, మీ భార్య పేరు శైలజ. కాదా?" అడిగాడు రామం.

"కాదు!" అన్నాడు సుబ్బు.

"మీరు, మీ భార్య... కరీబియన్ బీచుల్లో షికార్లు కొడుతూ... బీరు తాగుతూ సన్ బాత్ చేసారు... కాదా?"

"కాదు!"

"అంటే... హోటల్ కోకో బే రిసార్ట్‌లో... వారం రోజుల పాటు గడిపింది మీరు కాదా?"




"కాదు!"

"అంటే, జాలీ బీచ్‌లో జాలీగా తిరిగింది మీరు కాదా?"

"కాదు! అసలు ఆ పేరున్న బీచే నాకు తెలియదు."

"ఒకే కొబ్బరి బొండంలో రెండు స్ట్రాలు వేసుకొని... సుయ్ఁ... సుయ్ఁ... మని తాగింది మీరు, మీ భార్య కాదా?

"ఛీ!... నాకు కొబ్బరి బోండాలు అంటే అసహ్యం. అది నేను అయ్యుండదు."

"మీరూ... మీ ఆవిడ శైలజ బీచ్‌లో ఉన్న గొడుగు కింద ఉన్న టేబుల్ మీద బర్త్‌డే కేకో, మ్యారేజ్ డే కేకో కట్ చేసారు. థమన్ కంపోజ్ చేసిన రొమాంటిక్ సాంగ్స్ వింటూ...డిన్నర్ చేసారు...కాదా?"

"కేకులంటేనే అలర్జీ నాకు... కేక్ కట్ చేయడం ఏంటి? నేను థమన్ పాటలు తక్కువ వింటాను. దేవీశ్రీ ప్రసాద్ పాటలు ఎక్కువగా వింటాను. చూసారా? మీరు చెప్పే ఒక్క పోలిక కూడా మ్యాచ్ అవడం లేదు."

"మరి మీ భార్య శైలజ..."

సుబ్బు పరిస్థితి, అర్ధరాత్రి ప్రయాణంలో... అడవి ప్రాంతంలో కారు టైరు పంక్చర్ అయినట్లుగా ఉంది.

"అబ్బా! ఈ శైలజ ఎవరండీ?... అసలు ఏంటి మీ గోల. నాకు అసలు పెళ్లే కాలేదు!" అన్నాడు సుబ్బు.

"ఓహ్! ఆ అమ్మాయి మీ భార్య కాదా?... ఐతే గర్ల్ ఫ్రెండా?"

"అబ్బా! ఏ అమ్మాయండీ?"

"అదే, పొట్టిగా బక్క పల్చగా ఉండి, మీతో

కరీబియన్ దీవుల్లో తిరిగిందే, ఆ అమ్మాయి.”

“పొట్టిగా బక్క పల్చగా ఉన్న అమ్మాయిలు చాలా మంది ఉంటారు. కానీ అలాంటి వాళ్ళె వరితోనూ నేను తిరగలేదు!”

“బహుశ మర్చిపోయుంటాను... పొడ వుగా, లావుగా ఉన్నట్లుంది ఆ అమ్మాయి.... కదూ?!”

“అబ్బబ్బ! ఏంటండీ మీ గోల!! అసలు ఎవరు మీరు?”

“లాయర్ రామం. కరీబియన్ దీవుల్లో, మీకు నా పేరు చెప్పినట్లు గుర్తే? మర్చిపో యారేమో?”

“లేదు! మీరెవరో నాకు తెలియదు. నన్ను కాస్త ఏకాంతంగా వదిలేస్తారా?” అన్నాడు సుబ్బు.


“ఏకాంతంగా ఉండడానికి ఇక్కడికెందుకు వచ్చారు? ఏ బీచ్ కో వెళ్ళాల్సింది.” అన్నాడు రామం.

సుబ్బు, రామం వంక చురచురా చూసాడు.

“బహుశా, నాకు ఈ మధ్య మతిమరుపు వచ్చినట్లుంది... సారీ టూ ట్రబుల్ యూ...” అన్నాడు రామం.

“ఇట్సాల్ రైట్!” అన్నాడు సుబ్బు, కాస్త నెమ్మదిస్తూ.

రామం, వెనుదిరిగి ఇంట్లోకి వెళ్ళిపోతూ అన్నాడు...“నాకు మతిమరుపు వస్తే వచ్చిం దేమో గానీ, నా భార్య పది సంవత్సరాల క్రితం దుబాయి ప్రయాణంలో తన పక్క సీట్లో




కూర్చున్న ప్రయాణీకురాలి చెవి పోగుల డిజైన్ కూడా గుర్తు పెట్టుకుంటుంది. నా భార్య ఐతే కచ్చితంగా మిమ్మల్ని, మీ భార్యను గుర్తు పట్టి తీరుతుంది. అయినా, నేనే పొరబడి ఉంటాను లెండి. అబద్ధం చెప్పాల్సిన అవసరం మీకేం ఉంది? ”అనేసి లోపలికి వెళ్ళిపోయాడు.

ఇప్పుడు సుబ్బు పరిస్థితి, అట్లాంటిక్ మహా సముద్రం లో మునిగిపోతున్న బోటులా ఉంది.

ప్రపంచంలో ఇన్ని దేశాలు ఉండగా, వీడూ వీడి పెళ్లాం అక్కడికే వచ్చి చావాలా? అదీ, మూడేళ్ల తర్వాత ఇలా మళ్లీ కలుస్తాడని ఊహి స్తామా అనుకున్నాడు సుబ్బు.

తప్పులను దాచిపెడుతున్న కొద్దీ అవి ఇంకా పెరుగుతాయని, భవిష్యత్తును దహిస్తాయని తప్పులు చేసేవారికి సులభంగా తెలియదు.... ‘నా ప్రాణానికి వీడెక్కడ దాపురించాడు...’ అని అనుకుంటూ, సుబ్బు ఇంట్లోకి వచ్చాడు.

“చెప్పు సుబ్బు! ఏం పని మీద వచ్చినవ్?” అడిగాడు రాఘవరావు.

“అబ్బే! పనేం లేదు.. ఊరికే... చూసి పోదామని!” అన్నాడు సుబ్బు.

“చూసినవ్ కదా! ఇంక పో!” అన్నాడు రాఘవరావు జోకేసి... తన జోకుకు తానే నవ్వుకుంటూ.

“సరే మరి!” అన్నాడు సుబ్బు షూ ర్యాక్ వైపుకు నడుస్తూ.

“అరే! ఏదో మజాక్ చేస్తున్న! రా, కూర్చో.” అన్నాడు రాఘవరావు.

“మీరు అన్నారని కాదు. నేనే, వెళ్ళాలి. నాకు పనుంది!” అన్నాడు సుబ్బు.


“ఆదివారం ఏం పని?”

“ఫ్రెండ్స్‌ను కలవాలి.”

“సరేలే పో... ఇదిగో ఈయన లాయర్ రామం. ఈయన భార్యను ఎవరో కిడ్నాప్ చేసింద్రు. సౌమ్య అని ఇంకో అమ్మాయి. ఆమె కూడా కిడ్నాప్ అయ్యింది.

ఎవరో బట్టే బాజ్ గాళ్ళు మన తెలుగోళ్ల మీద పగ పట్టింద్రు,”అన్నాడు రాఘవరావు.

సుబ్బు,“ఓహ్..అయ్యో!”అని మాత్రం అన్నాడు. **(సశేషం)**





# ఆకలి రుచి

గంగాధర్ వడ్లమన్నాటి
9908445969

**"ఇదేం బాలేదురా మధూ!" అంటూ అలిగి అటు తిరిగిపోయాడు శేఖర్.**

**"ఏదిరా?" అంటూ శేఖరాన్ని ఇటు తిప్పి, తనని తాను ఓసారి పై నుండి కింద వరకూ పరీక్షగా చూసుకున్నాడు మధు.**

**"ఏది ఏవిట్రా నీ బొంద! ఈ ఊరు రెండు రోజుల క్రితమే వచ్చానన్నావ్. కానీ నన్ను కలిసే వీలు పడలేదంటున్నావ్? బావుందిరా... చాలా బావుంది! అంటే వెళ్ళేప్పుడు, ఏదో మమ అన్నట్టు మొక్కుబడిగా కలిసి, పేరుకి పలకరించి వెళ్ళి పోదాం అనుకున్నావే కానీ, ఈ చిన్నప్పటి ఫ్రెండ్ మీద నీకు ఆవగింజంత అభిమానం కూడా లేదని అర్థమౌతోందిలే!" చెప్పాడు శేఖర్ ముఖం చిట్లించి మళ్ళీ అటు తిరిగిపోయాడు.**

'వీడొకడు! ప్రతి చిన్న విషయానికీ అలుగుతాడు. పాత సినిమాల్లోలా ఓవర్ యాక్షనూ వీడూనూ...' అని మనసులో అనుకుని, శేఖరాన్ని ఇటు తిప్పి– "అబ్బబ్బే!... అలా ఏం కాదురా! కలిసే వీలు పడక కలవలేదు .నువ్వు ఈ విషయాన్ని మనసులో పెట్టుకుని నలిగి పోకు. మాటి మాటికీ అలిగి అటు తిరిగి పోకు." చెప్పాడు మధు

"లేకపోతే ఏవిట్రా! రాక రాక మా ఊరు ఏదో పని మీద వచ్చావ్ సరే... కానీ మొన్ననగా వచ్చి నేడా నన్ను కలవడం?...నిన్ను మేడ మీద నుండి తోసేయ్యాలన్నంత కోపం వస్తోంది నాకు. కనీసం ఓ రోజు ముందు చెప్పున్నా, నేనన్ని ఏర్పాట్లతో నిన్ను ఉక్కిరి బిక్కిరి చేసేసేవాడిని. కానీ నువ్వు ఇలా చెట్టు మీంచి పండు పడ్డట్టు హఠాత్తుగా ఊడిపడ్డావ్! సరిగ్గా ఈ సమయంలోనే, మా ఇంట్లో వాళ్ళంతా ఓ పెళ్ళికి వెళ్ళారు. నువ్వేమో ఇందాక ఫోన్లో, నిన్న సరిగా భోజనం చేయలేదు అని చెప్పావు కూడా!" శేఖర్ స్వరంలో కాస్త అసహనం.

"అవునురా నాయనా! నిన్న అదేదో వాహ్ హోటల్ అట!... పేరు చూసి దూరాను... భారంగా తిన్నాను. భోజనం అసలేం బాగా లేదు. రుచీపచీ ఏమీ లేదు! నేను సరిగ్గా నాలుగంటే నాలుగు ముద్దలు తినడానికి పెద్ద యుద్ధం చేసినంతపనయిందనుకో!" చెప్పాడు మధు.

"మరేం పర్లేదురా! పద ఇప్పుడు అలా వెళ్దాం. నాకు తెలిసిన ఒక బ్రహ్మాండమైన హోటల్ ఉంది, అక్కడ తినేద్దాం. నువ్వు అక్కడ ఓసారి తింటే వదలవు, అంత అద్భుతంగా ఉంటుంది రుచి. నువ్వే చూస్తావుగా!" చెప్పాడు శేఖర్ ఉత్సాహంగా.

"అలాగా! అయితే పద!" అన్నాడు మధు.

శేఖర్ నడుస్తూనే... "మధూ! ఇక్కడికి కాస్త దూరంలో మా మావయ్య ఉన్నాడు. అతని కుక్కకి మొన్నే రెండు కుక్కపిల్లలు పుట్టాయట... మా ఆవిడ ఓ కుక్క పిల్లని అడిగి ఉంచమంది. ఆ చిన్న విషయం చెప్పేసి వెళ్ళిపోదాం... సరేనా!" అడిగాడు శేఖర్.

'వీడూ, వీడి పైత్యం. ఫోన్ చేసి ఏడవాచ్చుగా. ఇప్పుడు గానీ నేను వద్దన్నానంటే, మళ్ళీ అలిగి అటు తిరిగిపోతాడు. బ్రతిమాలీ, బుజ్జగించే సరికి ఇంకా ఆలస్యం అయిపోతుంది. కనుక కామ్‌గా కాసేపుంటే పోతుంది.' అని మనసులో అనుకుని– "సరేరా!...అలానే వెళ్దాం!" అన్నాడు మధు బలవంతంగా నవ్వుతూ.



దానికోసం అర కిలోమీటర్ నడిపించాడు.

తర్వాత... ఇంకొంత దూరం నడిపించి– “ఒరేయ్ మధూ!... ఇదే మా ఊళ్ళో పెద్ద మార్కెట్టు. ఇక్కడ దొరకనిదంటూ ఉండదంటే నమ్ము!” చెప్పాడు గర్వంగా.

“ఇది పెద్ద మార్కెట్టా!... ఇంత చిన్నగా, ఇరుగ్గా ఉందే విటీ?” అడిగాడు మధు అయోమయంగా అటు చూస్తూ.

“దీని పేరు పెద్ద మార్కెట్టురా!” అని హడావుడిగా వెళ్ళి ఓ తమలపాకుల కట్ట కొని తెచ్చుకున్నాడు. తర్వాత మరొక పావు కిలోమీటర్ నడిపించి ఎవరో తెలిసిన వారిని పలకరించాడు.

ఇక మధు నడవలేక– “ఓరి దేవుడోయ్! ఇక నడవడం నా వల్ల కాదురా నాయనా. ఆకలి దంచేస్తోంది. నువ్వు చెప్పిన ఆ హోటల్ నుండి పార్శిల్ ఇక్కడికే తెప్పించు. ఇక్కడే తినేద్దాం!” చెప్పాడు మధు.

ఆ మాటలు వింటూనే, బుంగ మూతి పెట్టి మళ్ళీ అటు తిరిగిపోయాడు శేఖరం.

“అదేవిట్రా! మళ్ళీ అటు తిరిగిపోయావు. ఇప్పుడు నేనేవన్నానని?” అడిగాడు మధు, శేఖరాన్ని ఇటు తిప్పుతూ.

“లేకపోతే ఏవిట్రా! నిన్ను నడిపించడం నాకు మాత్రం సరదానా చెప్పు? నువు మా ఊరు చూసినట్టు ఉంటుందని ఇలా నాలుగడుగులు నడిపించానంతే. సరే ఉండు! ఇప్పుడే ఆ భోజనం తెప్పిస్తాను!” అని ఫోన్‌లో ఏదో టైప్ చేసి–

“పార్శిల్ తెమ్మనమని, తెలిసిన ఓ కుర్రాడికి మెసేజ్ పెట్టా్రా! ఐదు నిమిషాల్లో వచ్చేస్తుంది!” చెప్పాడు... అంటూనే ఇంటి దారి పట్టారు.

ఆ వచ్చిన భోజనాన్ని, మధు తిని తింటూనే, “అబ్బా చాలా బాగుందిరా భోజనం! నువు చెప్పినట్టే రుచి అదిరిపోయిందనుకో! రియల్లీ వండ్రఫుల్!! ”

“ఏంట్రా! అలా ఓ పక్క మెక్కేస్తూ... మరోపక్క మెచ్చేస్తున్నావ్. ఫుడ్డు అంత నచ్చిందా?...” అడిగాడు శేఖర్.


“చాలా బాగుందిరా! నిన్నటి దానితో పోలిస్తే చాలా అద్భుతంగా ఉందనే చెప్పాలి. దానికి, దీనికి అసలు పోలికే లేదు...బ్రేవ్!” అన్నాడు.


“అలాగా! కానీ, అది, మరి, మరేమో, నీకు ఓ విషయం చెప్పాలి...” అన్నాడు శేఖర్ సందేహిస్తూ.

“చెప్పు! ఎందుకు నసిగింగ్?”

“అదీ మరీ... నేను చెప్పిన ఆ హోటల్ ఇవాళ ఎందుకో తెరవలేదట. సరే, ఏదయితే అదయిందని, దేవుడి మీద భారం వేసి, నువ్ నిన్న తిని బాలేదన్న ఆ వాహ్ హోటల్ నుండే తెప్పించాను. కానీ ఆకలితో ఉన్నావేమో,లొట్టిపిట్ట తిన్నట్టు, లొట్టలేసుకుని మరీ తినేసావ్...” అని శేఖర్ చెప్పీ చెప్పగానే దేభ్యపు మొహం పెట్టాడు మధు.

## మనిషికి ఆకలి లేకపోతే...







# నెల నెలా నవ్వుల వెన్నెల





**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు **ప్రతి నెలా ఒక అంశం** మీద హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


## ఈ నెల అంశం- ప్రసాదం






















రెండుగంటల పూజ తరువాత పంతులుగారు
కొట్టే గంట భలే ఉంటుంది కదా...
ఇంక ప్రసాదం పెడతారని...!!



ఆ గుడిలో నగలు బాగానే దొంగిలించా!
తాపీగా ప్రసాదం తింటూ దొరికి పోయా!
419
420
శరత్ బాబు


మనం తెచ్చిన కొబ్బరికాయ పెద్దది!
పూజారి గారు 'ప్రసాదం' చిప్ప చిన్నది
ఇస్తున్నారు, అడగండీ??



ప్రసాదం సేవించిన తర్వాత
చేతులు కడుక్కోవాలి తల్లీ!


సంకోచం వద్దు. నువ్వేమిచ్చినా
నాకు మహాప్రసాదమే ప్రియమిత్రమా!!


ఎవడో..."అవినీతి సొమ్ము"తో చేయించినట్లుంది....'ప్రసాదం'..!!
చూస్కోవాలి కదా స్వామీ....!?


ఇది లంచం కాద్సార్...ఇతరులు నాకు ఏమి ఇచ్చినా
దానిని "ప్రసాదంగా" భావించి తీసుకుంటా..
ఇదీ అంతే..!
గవర్నమెంటు ఆఫీసు
A.C.B
వి. బాలకృష్ణ


నీ ఫేవరిట్ గాడ్ ఎవరు చెప్పు. ఆ టెంపుల్ కు తీసికెళ్తాను
ఏ గాడ్ అయినా ఒక్కటే డాడీ. ప్రసాదం ఏ గుళ్లో బాగుంటుందో ఆ గుడికి వెళ్దాము.
Siva Prasad



# పార్టీ చేసుకుందాం రండి!

—పేట యుగంధర్, 9492571731

**నోటిదూల నాగేశు, మెల్ల కన్ను మల్లేసు, కుంటి కాలు కమలేశు ఎప్పటిలాగే చెరువు గట్టుపైకి చేరారు. అందరి నాలుకలూ నవనవలాడతా ఉంటాయి. ప్రతి రోజూ సాయంత్రానికి మిర్చిబజ్జీ, డ్రింక్(కూల్‌డ్రింకేనండీ) పడాల్సిందే.**

**"ఒరేయ్! అందరూ వచ్చినాము గానీ... ఆ పిసినిగొట్టు పరమేశు ఇంకా రాలేదేందిరా?" అడిగినాడు నాగేశు.**

"డ్రింక్ కొనేటప్పుడు వెనకుంటాడు. కొట్టే టప్పుడు ముందుంటాడు. వాడు రాకపోతేనే మంచిది." అన్నాడు మల్లేసు.

"నువ్వు చెప్పింది నిజమేరోయ్! పీకాలదాకా తాగుతాడు, బజ్జీలు బాగానే మింగుతాడు. బిల్లు కట్టమంటే పర్సు మరచిపోయానంటాడు. ఆదు రాకపోతే మనకు ఎగస్ట్రా దక్కుతుంది." చెప్పినాడు కమలేశు.

"వాడి సంగతి ఒగ్గేయండ్రా!... ఇయ్యాల స్పాన్సర్‌షిప్ చేసే మగానుభావుడు ఎవడో చెప్పండి?" అడిగాడు నాగేశు.


"నిన్న గూడా నేనే పార్టీ ఇచ్చినా... ఇయ్యాల మీరెవరైనా ఇయ్యండి!" అన్నాడు కమలేశు.

"నిన్న ఇస్తే, ఇయ్యాల ఇయ్యకూడదా ఏమి? పోయిన వారంలో నాలుగు రోజులు వరుసగా నేనే అన్నీ అరేంజ్ చేసినా కదా!" అన్నాడు మల్లేసు.

ఇంతలో కమలేశు ఫోన్ ట్రింగ్ ట్రింగ్ మని రింగయ్యింది. చూస్తే చేసింది పరమేశు.

"ఒరేయ్! వాడికి మనం ఇక్కడ ఉందామని చెప్పద్దు. ఖాళీ చేతులతో వచ్చి, కడుపుబ్బేదాక తిని, తాగి పోతాడు." అన్నాడు నాగేశు.

సరే అన్నట్టు తల ఆడిస్తూ ఫోను ఎత్తినాడు కమలేశు.




"ఒరేయ్! కమలేశూ! ఏడుండారు రా?" అడిగినాడు పిసినిగొట్టు పరమేశు.

"కోతల యేల కదా! కయ్యికాడ ఉండాను." చెప్పినాడు కమలేశు.

"మల్లేసు, నాగేశు ఏడుండారు?" అడిగి నాడు.

"తెలియదబ్బా! వాళ్ళు ఏడుండారో ఏమో!" అన్నేడు.

"వాళ్ళిద్దరికీ ఫోను చేసి మామిడి తోపు కాడికి వచ్చేయమని చెప్పు. నువ్వు కూడా తొందరగా వచ్చేయి. మీ అందరికీ గ్రాండ్‌గా పార్టీ ఇస్తా ఉండాను!" అన్నాడు పరమేశు.

"నువ్వు పార్టీ ఇస్తా ఉండావా?" నమ్మలే నట్టు అడిగినాడు కమలేశు.

"ఔ! మిర్చి బజ్జీలు, ఆలూబోండాలు, కూల్ డ్రింక్స్ కొనుకున్నా! కొంచెం సేపట్లో వచ్చేస్తా ఉంటాను." చెప్పినాడు పరమేశు.

ఆ మాటలు విని మిత్రులందరూ నివ్వెర పోయినారు. ప్రాణం పోతా ఉన్నా పైసా కూడా విదల్చని పరమేశు అంత ఖర్చు పెడతా ఉండా డంటే అందరికీ ఒకటే ఆశ్చర్యం.

"ఒరేయ్ పరమేశు! ఏంటి రా విశేషము?" ఫోనులోనే చిన్నగా అడిగాడు కమలేశు.

"రేపటి నుండి పదైదు రోజులు పట్నంలోనే ఉండాల్సి వస్తుంది. అందుకే నా గుర్తుగా మీ అందరికీ పార్టీ!" అంటూ ఫోన్ కట్ చేసినాడు పరమేశు.

మిత్రుల ముఖాల్లో మూసిముసి నవ్వులు చేరినాయి. పరమేశు పార్టీ ఇస్తే ఎంజాయ్ చేయాలనేది వాళ్ళకు ఎన్నాళ్ల నుండో ఊరి స్తున్న కోరికాయే!

"వాడు ఇంత ఖర్చు పెట్టి పార్టీ పెడతా ఉండాడంటే కారణం ఏమై ఉంటాదబ్బా!..." ఆలోచనలో పడినారు సావాసగోళ్ళు.

"వాడు తెల్లారి ఏదో కాయితాలు ఎత్తుకోని పట్నం పోయినాడు. సదువుకున్నోడు కదా! పట్నంలో ఏదైనా ఉద్దేగం వచ్చిందేమో!..." ఆకాశంకేసి చూస్తా ఆలోచిస్తూ చెప్పినాడు మల్లేసు.


"వాడు సదివింది ఇంటరే కదా! అంతదానికి ఉద్దేగం కూడా వస్తుందా?" ఆశ్చర్యంగా అడిగి నాడు కమలేశు.

"మనం ముగ్గరం సదివింది ఐదు, ఏడు, తొమ్మిది. అట్టాంటిది ఇంటరు సదువు గురించి మనకేమి తెలుసబ్బా! ఇంటరుకు కూడా ఏదైనా ఉద్దేగాలు ఉండాయేమో పట్నంలో! ఆడు ఇంకొంచెం సేపిటికి వచ్చేస్తాడు కదా! ఆడే సెప్తాడు లే!" అన్నేడు నాగేశు.


ఇంతలో పరమేశు రెండు చేతులతో రెండు సంచీలు పట్టుకోని వచ్చినాడు. సావాసగోళ్ళందరూ పందేలు పడి మరీ పరమేశుకు సేక్కు హ్యాండులు ఇచ్చినారు. అభినందనలు చెప్పినారు. ఆలింగనాలు చేసు కున్నేరు. పరమేశు తీసుకొచ్చిన బజ్జీలు, డ్రింక్‌లు తింటూ తాగుతూ... విషయం అడిగినారు.


"ఏమీ లేదబ్బా! నిన్న సాయంత్రం మనం కలిసినప్పుడు పడిశం, దగ్గు ఉండాదని చెప్పినాను కదా! రాత్రంతా ఒకటే జరము కాసింది... ఎందుకైనా మంచిదని తెల్లారికి ముందుగానే ఆధారు కార్డు, ఎల్తు కార్డు ఎత్తుకోని పట్నం పుయ్యి కరోనా టెస్ట్ చేయించినా! పాజిటివ్ వచ్చింది. గుడ్డలు సర్దుకోని వచ్చి క్వారంటైన్లో పదైదు రోజులు ఉండాలని డాక్టరు చెప్పినాడు. మరి నేను క్వారంటైంలో పదైదు రోజులుంటే మీరందరూ నా మీద బెంగపెట్టు కుంటారు కదా! పైగా కరోనాతో క్వారంటైన్లో చేరినాక జబ్బు తగ్గి తిరిగి వస్తానో లేదో! మీరందరూ చానాసార్లు పార్టీలు ఇచ్చినారు. నేనేమో ఒక్కసారి కూడా ఇయ్యలేదు. అటు ఇటు జరిగి నాకేదైనా అయితే, మీకు ఒక్కసారి కూడా పార్టీ ఇయ్యకుండా పోయినానని చెడ్డ పేరుతో పోవడం ఎందుకు? అందుకే నా గుర్తుగా ఈ పార్టీ!" నింపాదిగా చెప్పినాడు పరమేశు.


ఆడి మాటలు వినగానే మిగిలిన ముగ్గురు సావాసగాళ్ళ పైప్రాణాలు పైనే పోయినట్టు అనిపించింది.





# మనిషికి ఆకలి లేకపోతే...





Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P


ప్రతినెలా ఆరోగ్యకరమైన హాస్యంతో.... ఇంటిల్లిపాదినీ అలరిస్తున్న
ఏకైక హాస్య పత్రిక హాస్యానందం తెలుగు మాసపత్రిక.

✦ సంవత్సర చందా- రూ.300/-
✦ 2 సంవత్సరాల చందా- రూ.500/-

ఈ పాట్లు మీకెందుకు
చెప్పండి...
చందాదారులుగా
చేరండి!

**జీవిత చందా**
**₹ 5000/-**

✦ వీరికి పత్రిక ప్రతినెలా రిజిష్టర్ పోస్ట్‌లో పంపబడుతుంది.
✦ సంవత్సరంలో ఒక నెల వీరి కోరిక మేరకు 'శుభాకాంక్షలు' ప్రకటన ప్రచురిస్తాం!



గత
19 ఏళ్ళుగా
ఇంటిల్లిపాదినీ
నవ్వించే పని పెట్టుకున్న
ఏకైక హాస్య మాస పత్రిక
హాస్యానందం



మీ చందాని
గూగుల్‌పే /
ఫోన్ పే ద్వారా గాని
పంపించగలరు.
చిరునామా వాట్సాప్
నెంబర్‌కు పంపగలరు.
మీరు పంపవలసిన నంబరు-
9849630637



*Hasyanandam*
#8-215/4, Near Ramalayam,
YERRABALEM-522 503, Mangalagiri, Guntur Dist.
Ph: 9849630637. email: hasyanandam.mag@gmail.com

Hasyanandam September 2021. RNI No. APTEL 08387/01/1/2003-TC



రైతన్నలకు, డీలర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు, మా శ్రేయోభిలాషులకు

వినాయక చవితి శుభాకాంక్షలు

kaveri seed company limited

kaveri seeds®

513-8, 5th Floor, Minerva Complex, S.D.Road,
Secunderabad-500 003